

త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, మరియు సంబంధంలో స్వార్థం లేనప్పుడు, అటువంటి సంబంధం చాలా అందంగా మారుతుంది, అక్కడ చాలా ప్రేమ మ రియు శాంతి ఉంటుంది.
-గురు దేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ


# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 10 | సంచిక : 322 | ఆదివారం | 14 సెప్టెంబర్ 2025 | పేజీలు : 04 వెల ₹5


# మణిపూర్ మరో మణిహారం

- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ బాధితులకు పరామర్శ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ

మణిపుర్ పేరులోనే మణి ఉందని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడా రు. మణిపుర్‌ను వేగంగా ప్రగతి పథంలో పయనిం పజేస్తాం అని, మణిపుర్ కోసం 7వేల కోట్ల ప్రాజెక్టు లను ప్రారంభిస్తున్నా మని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు.



## జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

- క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట
- కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు
- భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందన్న ప్రధాని మోడీ

04





# ఒక్క నీటిబొట్టునూ వదలొద్దు

- ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
- 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే
- కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి
- న్యాయనిపుణులు, అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎం సీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టా లన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెం ట ఓనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించా లని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనా లను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారుల ను ఆదేశించారు.

మిగతా 2 లో






# తెలంగాణ జీవధారం కాళేశ్వరం

## మా రిపోర్టును ఘోష్ కమిషన్ తొక్కిపెట్టింది

- రిటైర్డ్ ఇంజినీర్ దామోదర్ రెడ్డి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు, ఇంజనీర్లు

రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం కాకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని సాగు నీటి రంగ నిపుణులు, రాజకీయనాయకులు సూచించారు. తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే జీవధార అని స్పష్టం చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టులో కొన్ని ఇబ్బందులు వచ్చినా ఇప్పుడు కూడా యథాతథంగా నీటిని వినియోగించు కోవచ్చని వారు సూచించారు.

03

# మాదకద్రవ్యాలను మట్టుబెట్టాలి

- సమర్థంగా విధులు నిర్వహించాలి
- మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలి
- నకిలీ, కల్తీ మద్యాన్ని ఉపేక్షించం
- అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి



02

ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు-సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు.



అవకతవకలపై అప్పీల్

## నిరుద్యోగులకు అవమానం

- గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం
- నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
- నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు

03

కొండాసురేఖ-నాయిని మధ్య

## మళ్లీ విభేదాలు

ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు



02



02

## శాపంగా సెలవుదినం నలుగురు దుర్మరణం

- మూడు కుటుంబాల్లో తీవ్ర విషాదం
- కొమురంభీం జిల్లాలో ఘటన



03

## నగరంలో పలుచోట్ల వర్షం





# మావోయిస్టు అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నట్లు సమాచారం. సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలుస్తోంది. సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు. ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్ఎస్‌యూ, జన నాట్యమండలిలో పని చేశారు. 1996లో కమాండర్‌గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారని జితేందర్ తెలిపారు.

## శాపంగా సెలవుదినం నలుగురు దుర్మరణం

**శాపంగా మారిన సెలవు దినం.. ● మూడు కుటుంబాల్లో తీవ్ర విషాదం**



**ప్రజా దీవెన, ఆసిఫాబాద్/వాంకిడి :** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ధాబా గ్రామంలోని చికిలి వాగులో శనివారం నలుగురు మునిగి మరణించగా, మూడు కుటుంబాలలో తీవ్ర విషాదం నెలకొంది. సెలవు దినం కావడం ఆ కుటుంబాలకు శాపంగా మారింది. రెండో శనివారం సెలవు దినం కావడంతో ఇద్దరు బాలికలు అదే శశికళ(10), వాడయి మహేశ్వరి(13), బాలుడు మోహరలే గణేష్(10) తల్లితో కలిసి చేనుకు వెళ్లారు. చేనులో యూరియా వేసిన తర్వాత యూరియా సంచులను కడగడానికి చికిలి వాగులో దిగి యూరియా సంచులు శుభ్రం చేస్తుండగా, ఒక సంచి నీటిలో కొట్టుకుపోతుండగా, దాని తీయడానికి గణేష్ అనే బాలుడు ప్రయత్నించి నీటిలో మునిగిపోయాడు. బాలుడిని రక్షించడానికి తల్లి మొహర్లె నిర్మల బాయి (35) వాగులోకి దిగింది. ఆమె సైతం నీటిలో కొట్టుకోపోతుండడంతో అక్కడ ఉన్న మహేశ్వరి, శశికళ ఆమెను రక్షించడానికి ప్రయత్నించి వారు కూడా నీటిలో గల్లంతయ్యారు. ఇది గమనించిన మరో బాలిక గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా, గ్రామస్తులు వచ్చి చికిలి వాగులో గాలించి మృతదేహాలను బయటకి తీశారు. అప్పటికే వారు మృతి చెందారు. నలుగురు నీటిలో మునిగి మరణించడంతో ధాబా గ్రామంలో విషాదం నెలకొంది. మూడు కుటుంబాలకు చెందిన నలుగురు క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన అందరిని కలిచివేసింది.

## కారు దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

**ఏడుగురు నిందితుల అరెస్ట్**

**కారు డ్రైవర్ మధు సూత్రధారిగా గుర్తింపు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారి దోపిడీని పోలీసులు ఛేదించారు. కారులో వెళుతున్న వ్యాపారిని అడ్డగించి దోచుకున్న కేసులో పోలీసులు వెంటనే దుండుగులను పట్టుకోగలిగారు. దాడికి పాల్పడిన ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి స్టీల్ వ్యాపారి డ్రైవర్ మధు అని గుర్తించారు. వికారాబాద్ వెళ్లి నగదు తీసుకొస్తున్న విషయాన్ని మధు తన గ్యాంగ్‌కు చెప్పాడు. అనంతరం మధు, సాయిబాబాపై దాడి చేసినట్లు నటించి దుండగులు నగదు బ్యాగుతో పరారయ్యారని పోలీసులు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా కీసరకు చెందిన స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ వికారాబాద్‌లో తనకు రావాల్సిన రూ.40 లక్షల కోసం డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను శుక్రవారం ఉదయం పంపారు. వారిద్దరూ డబ్బు తీసుకొని కారులో తిరుగు ప్రయాణ మయ్యారు. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్-పర్వేద గ్రామాల మార్గంలోకి రాగానే ఓ కారు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. ఆ తర్వాత నిందితులు.. తుపాకీ, కత్తితో బెదిరించి డబ్బులు దోచుకెళ్లారు. అయితే కొద్దిదూరం వెళ్లాక నిందితుల కారు బోల్తాపడటంతో రూ.8.5 లక్షలు వదిలేసి మిగిలిన డబ్బుతో పరారయ్యారు. నిందితుల కోసం పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి పట్టుకున్నారు.



# ఒక్క నీటిబొట్టునూ వదలొద్దు

మొదటి పేజీ తరువాయి



స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం -మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకి 512 టీఎంసీలు కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీ-ఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకు పోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీ-ఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థం పెంచుకోవటంతో పాటు- పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు- పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు- మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణా ప్రాంతంలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. తెలంగాణ తరఫున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు-, కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశర చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.



## మాదకద్రవ్యాలను మట్టుబెట్టాలి

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు-సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీమ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎక్సైజ్ శాఖ పట్టుకున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను పట్టుకున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవన్లో రాష్ట్ర ఆబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్ హడల్స్‌ట్రేషన్ వంటి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎక్కడైనా కల్తీ మద్యం లేదా డ్రగ్స్ లాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించారు. గతంలో చోటు-చేసుకున్న ఘటనలపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చర్లపల్లి ఘటనపై వస్తున్న వార్తలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అక్కడ 12 వేల కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ పట్టుబడ్డాయన్న వార్తలు వాస్తవం కాదని, నిజానికి 3 నుండి 4 కోట్ల వరకు మాత్రమే ఉన్నట్లు- అంచనా వేశామని ఆయన స్పష్టం చేశారు. ఆ ప్రదేశం పెద్ద ఫ్యాక్టరీ కాకుండా చిన్న షెడ్ మాత్రమేనని, అక్కడ కొంతమంది డ్రగ్స్ తయారీ చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న సమయంలో పట్టుకున్నామని వివరించారు. ప్రభుత్వ పరువు పెంచే విధంగానే వ్యవహరించాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే చర్యలను సహించబోమని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. ఎవరైనా తప్పు చేసినా వదిలేది లేదని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కొండాసురేఖ-నాయిని మధ్య మళ్లీ విభేదాలు

**ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు**

**ప్రజా దీవెన, వరంగల్ :** వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విబేధాలు మళ్లీ ముదురుదుతున్నాయి.

భద్రకాళీ ఆలయ పాలకమండలి కమిటీ- విషయంలో మంత్రి కొండా సురేఖ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య చిచ్చురేగింది. తన నియోజకవర్గంలోని ఆలయంలో తనకు సమాచారం ఇవ్వకుండా ఇద్దరు ధర్మకర్తలను నియమించడంపై ఎమ్మెల్యే మండిపడుతున్నారు. కొండ సురేఖ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే కొనసాగితే నష్టం జరుగుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారని అని ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని ధ్వజమెత్తారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికని, తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు.

## బూర్గుల చిరస్మరణీయ నేత

**వర్ధంతి సందర్భంగా గుర్తు చేసుకున్న సిఎం**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** డాక్టర్. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా చిరస్మరణీయుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బహు భాషావేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా రాష్ట్రానికి అందించిన సేవలను ఆయన వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. రెవెన్యూ మంత్రిగా వినోబా భావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించి భూ-సంస్కరణలకు నాంది పలికారన్నారు. బూర్గుల గారి రాజకీయం, న్యాయ వ్యవస్థలపై అవగాహన, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన తెలిపారు. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో విశిష్టమైన సేవలందించారని ఆయనను గుర్తుచేసుకున్నారు.

## వనదుర్గ ఆలయానికి వరదపోటు

**మరోమారు ఆలయం మూసివేత**

**ప్రజా దీవెన, మెదక్ :** జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం వద్ద వరద ప్రవాహం మరోసారి పెరిగింది. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి మంజీరానదిలో వరద ఉధృతి పెరిగింది. గర్భగుడి ముందు నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో ఆలయాన్ని మరోసారి అధికారులు మూసివేశారు. ఇటీవలే కురిసిన వర్షాలకు దాదాపు నెల రోజులుగా మూతపడిన ఈ ఆలయం మూడ్రోజుల క్రితమే అమ్మవారి మూలవిరాట్ దర్శనాలు పునః ప్రారంభమయ్యాయి. ఇంతలోనే మరోసారి వరద పెరగడంతో ఆలయాన్ని మూసివేయాల్సి వచ్చింది. శనివారం తెల్లవారుజామున అర్చకులు అమ్మవారికి అభిషేకం చేపట్టి సహస్రనామార్చన, కుంకుమార్చన అనంతరం ఆలయాన్ని మూసివేశారు. దుర్గామాతకు రాజగోపురంలో పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు రాకుండా కట్టడి విధించారు.

## లోయర్ మానేర్ డ్యామ్‌లో వలకు చిక్కిన అరుదైన చేప

**ప్రజా దీవెన, కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో లోయర్ మానేర్ డ్యామ్ లో వలకు అరుదైన భారీ చేప చిక్కింది. రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన బోళ్ల భూమయ్య అనే మత్స్యకారుడు రోజువారి లాగే చేపలు పట్టేందుకు శనివారం ఉదయం మానేరు డ్యామ్ కు వెళ్ళాడు. ఈ క్రమంలో తన వలలు తీస్తుండగా ఎర్ర రంగులో ఉన్న వెరైటీ- చేప భారీ సైజులో కనిపించడంతో పైకి తీసి గమనించాడు. ఇట్లాంటి చేప ఇప్పటివరకు లోయర్ మానేరు రిజర్వాయర్ లో కనిపించలేదని మత్స్యకారులు తెలిపారు. ఇది ఉత్తర ప్రదేశ్‌కు చెందిన చేపగా పలువురు చెబుతు న్నారు. ఈ వెరైటీ- చేప చూసేందుకు గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.

# తెలంగాణ జీవధారం కాళేశ్వరం

- మా రిపోర్టును ఘోష్ కమిషన్ తొక్కిపెట్టింది
- రిటైర్డ్ ఇంజినీర్ దామోదర్ రెడ్డి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు,ఇంజనీర్లు



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం కాకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని సాగు నీటి రంగ నిపుణులు, రాజకీయనాయకులు సూచించారు. తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే జీవధార అని స్పష్టం చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టులో కొన్ని ఇబ్బందులు వచ్చినా ఇప్పుడు కూడా యథాతథంగా నీటిని వినియోగించుకోవచ్చని వారు సూచించారు. గత ప్రభుత్వాన్ని నిదించడమే లక్ష్యంగా కాళేశ్వరం ప్రాజెక్టును ఫెల్యూయర్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని రిటైర్డ్ ఇంజినీర్లు, సమావేశంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయ పడ్డారు. సీనియర్ జర్నలిస్టు ఎ.రమణ కుమార్ అధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శనివారం 'గోదావరి జలాలు–కాళేశ్వరం ప్రాజెక్టు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ నీళ్లపై కుట్ర జరుగుతున్నదని, ఈ కుట్రలో బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్‌లు భాగమని సమావేశంలో పాల్గొన్న కొందరు వక్తలు అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ మెడిగడ్డలో కుంగిన పిల్లర్లను బూచీగా చూపి గోదావరి జలాలను బనకచర్లకు తరలించుకుపోయే కుట్రను రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడులు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వం లేకుండా చేస్తే ఇక్కడి వనరులను దోచుకోవచ్చని చంద్రబాబు ప్రయత్నాలు చేస్తుంటే, దానికి రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారని అన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని తెలిసినా ఉదేశ్యపూర్వకంగా దానిని తెరపైకి తెస్తున్నారని క్రాంతి కిరణ్ అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రిటైర్డ్ ఇంజనీర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే లైఫ్ లైన్ అన్నారు. మెడిగడ్డనుంచి మిడ్ మానేరుకు కాలువల ద్వారా కానీ, టన్నెల్ ద్వారా కానీ నీటిని తరలించే అవకాశం లేనందునే అన్నారం, సుందిళ్ళ రిజర్వేషన్లను నిర్మించాల్సి వచ్చిందని అన్నారు. పి.సి ఘోష్ కమిషన్‌కు తాము ఇచ్చిన నివేదికను తొక్కి పెట్టారని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ దామోదర్ రెడ్డి అన్నారు. ఘోష్ కమిషన్ నివేదికలో తాము చెప్పిన అంశాలు కానీ, ఇచ్చిన నివేదికలోని విషయాలు కానీ లేవని దామోదర్ రెడ్డి చెప్పారు. మరో రిటైర్డ్ ఇంజనీర్ టి.వెంకటేశం మాట్లాడుతూ ఇప్పుడు నీళ్లల్లో తెలంగాణకు అన్యాయం జరిగే పరిస్థితి వచ్చిందన్నారు. మనకు కేటాయించిన 969 టీఎంసీ నీటిలో 300 టీఎంసీలు కూడా వాడుకోలేదన్నారు. గోదావరిలో మనకు కేటాయించిన నీటిని సంపూర్ణంగా ఉపయోగించుకోవాలంటే కాళేశ్వరం ఒక్కటే మనకు మార్గం అన్నారు. తెలంగాణ రైతాంగానికి మేలు జరగాలంటే అది కాళేశ్వరం ద్వారా మాత్రమే సాధ్యమౌతుందని అన్నారు. ఇప్పుడు కూడా యథాతథంగా బ్యారేజీల ద్వారా మినిమమ్ లెవల్స్ మెయింటేన్ చేస్తూ నీటిని లిఫ్ట్ చేయవచ్చునని అన్నారు. మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండె కాయ లాంటిదని, కరువు వచ్చినప్పుడు కాళేశ్వరం లైఫ్‌లైన్‌గా పనిచేస్తుందని అన్నారు. శ్రీరాంసాగర్,నిజాంసాగర్, సింగూర్ లకు ఆగస్టులోనే నీళ్లు వస్తాయని పీసీ ఘోష్ కమిషన్‌కు కూడా తాము నివేదిక ఇచ్చామని, తెలంగాణకు కాళేశ్వరమే లైఫ్ లైన్ అని చెప్పామని వారు స్పష్టం చేశాం. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, మాజీ ఎం.పి బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఎల్లంపల్లి నుంచి నీటిని వాడుకునే అవకాశం ఉన్నా మెడిగడ్డ నిర్మించారని అన్నారు. నీటి కోసం, భూమి కోసం ఎన్ని లక్షల కోట్లు ఖర్చు చేసినా తప్పులేదని, కానీ ప్రజా ధనం వృధా కావొద్దని అన్నారు. తానూ కేసీఆర్ శిష్యున్నేనని, ఆ యూనివర్సిటీలోనే చదువుకొని వచ్చానని బూర నర్సయ్య గౌడ్ అన్నారు. సిపిఎం నాయకులు సాగర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టేందుకు మొత్తం ఖర్చు లక్షకోట్లే కాలేదని, అయినా లక్ష కోట్లు తిన్నారంటూ ప్రచారం చేయడం హాస్యాస్పదం అన్నారు. ప్రజల ప్రయోజనాలకంటే రాజకీయ ప్రయోజనాలే ఎక్కువయ్యాయని అన్నారు. తెలంగాణలో వరి ధాన్యం, పంటల ఉత్పత్తి పెరిగిందంటే అది కేసీఆర్ ప్రభుత్వం కృషివల్లనే అని సిపిఎం నాయకుడు సాగర్ అన్నారు. ఈ రోజు తెలంగాణ వరిధాన్యం పండించడంలో అగ్రభాగాన ఉందంటే గత ప్రభుత్వ చెరువుల పునరుద్ధరణ వల్లే అని, రైతులకు ఉచిత కరెంటు, చెరువుల పునరుద్ధరణ గత ప్రభుత్వ హాయంలో జరిగిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో 24 గంటలు రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వడం లేదని సిపిఎం నేత అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో నీటిపారుదలరంగ నిపుణులు వి.ప్రకాష్, సీపీఎం నేత సారంపల్లి మల్లారెడ్డి, సీపీఐ నేత పశ్య పద్మ, రైతు నాయకుడు, మాజీ జెడ్పీటీసీ సంజీవ్ నాయక్, సీనియర్ జర్నలిస్టులు నర్రా విజయ్, శివారెడ్డి, రాము, హెస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అవకతవకలపై అప్పీల్ నిరుద్యోగులకు అవమానం

- గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం
- నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
- నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు



**ప్రజా దీవెన, సిద్ధిపేట :** గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిండని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్‌నగర్‌లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్–1లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని అన్నారు. హైకోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్లాలనుకోవడం సిగ్గు చేటు అని తప్పుదిద్దుకోకుండా అప్పీల్ కి వెళ్లాలనుకోవడం సరికాదని విమర్శించారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని హరీశ్ పేర్కొన్నారు. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు. సిద్దిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్థమవుతుంది. పోటీ ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం విలువ తెలుస్తుంది.. డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు.

# కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఔదార్యం

- అంధ బాలుడి కుటుంబానికి అండ
- ఏడున్నర లక్షల చెక్కు అందచేత



**ప్రజా దీవెన, సంగారెడ్డి :** సామాజిక సేవా కార్యక్రమాల్లోనే కాదు.. ఉదారతలో సైతం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జయప్రకాశ్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న అంధ బాలుడి కుటుంబానికి ఆయన అండగా నిలిచారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లోంకా తండాకు చెందిన వికాస్ నాయక్ మూడేళ్ల వయస్సులో అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో అతడు కంటి చూపును కోల్పోయాడు. అతడి తల్లిదండ్రులు ఎన్ని ఆస్పత్రులకు తిరిగినా..వికాస్‌కు చూపు మాత్రం రాలేదు. ప్రస్తుతం నిజామాబాద్‌లోని అంధుల పాఠశాలలో వికాస్ ఐదో తరగతి చదువుతున్నారు. ఇక అతడికి చూపు లేకున్నా వికాస్ నాయక్.. గాయకుడిగా రాణిస్తున్నాడు. అయితే వికాస్ నాయక్ తండ్రికి రెండు కిడ్నీలు పాడైపోయి.. మంచం పట్టాడు. వికాస్ కంటి చూపు కోసం.. అతడి తండ్రి చికిత్స కోసం ఆ కుటుంబం భారీగా అప్పు చేసింది. దీంతో అసలుతోపాటు వడ్డీ సైతం భారీగా పెరిగిపోయింది. అప్పు వడ్డీ కలిసి.. దాదాపు రూ. 6 లక్షలకుపైగా దాటింది. ఈ నేపథ్యంలో ఇటీవల వికాస్ కుటుంబ సభ్యులు.. జగ్గారెడ్డిని కలిసి కుటుంబ పరిస్థితిని వివరించి.. తమకు సహాయం చేయాలంటూ జగ్గారెడ్డికి అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో శనివారం సంగారెడ్డిలోని తన నివాసానికి వికాస్ కుటుంబాన్ని జగ్గారెడ్డి పిలుపించుకున్నారు. ఈ సందర్భంగా రూ. 7.50 లక్షల చెక్కను వికాస్ కుటుంబానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అంధుడైన వికాస్ గానం చేసిన పాటలకు జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. వికాస్‌కు స్మార్ట్ ఫోన్‌ను కొనుగోలు చేసి అందజేశారు. తాను ఇచ్చిన నగదుతో అప్పు తీర్చడమే కాకుండా.. యూట్యూబ్ చానల నిర్వహించుకునేందుకు మిగిలిన మొత్తాన్ని వినియోగించాలంటూ వికాశ్ కుటుంబ సభ్యులకు పీసీసీ వర్కిగ్ ఆ డబ్బుతో అప్పును పూర్తి తీర్చడమే కాకుండా యూట్యూబ్ ఛానల్ నిర్వహణకు మిగిలిన మొత్తాన్ని వెచ్చించాలని వికాస్‌కు సూచించారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ.. బాగా చదువుకుని కలెక్టర్ అవడమే తన లక్ష్యమని వికాస్ నాయక్ ఈ సందర్భంగా జగ్గారెడ్డికి వివరించారు. అనంతరం స్వయంగా ఆయనే కారును ఏర్పాటు– చేసి వికాస్ నాయక్ కుటుంబాన్ని వారి స్వస్థలానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పంపించారు.

# యూపీపీఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

## బీజేపీ అధ్యక్షుడు రామ్ డిమాండ్



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** యూపీపీఎస్సీ తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టీజీపీఎస్సీ) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్, అశోక్ నగర్ లైబ్రరీ వద్ద,అఫ్జల్‌గంజ్ లైబ్రరీ వద్ద ఇంకా వివిధ ఇనిస్టిట్యూట్స్ వద్ద రాత్రింభవళ్ళు చదువుతూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 70 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ మాటలు చెప్పడమే తప్ప నియామకాలకు సంబంధించి లెక్కలు చూపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఆ ప్రకారం నియామకాలు చేపట్టాలని రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నగరంలో పలుచోట్ల వర్షం



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు– ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. నగరంలో కొన్ని గంటల నుంచి నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరింది. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే టైం కావడంతో వాహనదారుల ఇక్కట్లు– పడుతున్నారు. రాగల రెండు గంటల్లో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు– వాతావరణ శాఖ హెచ్చరించింది. నగరంలోని సికింద్రాబాద్, బేగంపేట్, రసూల్‌పుర, సోమాజిగూడ, మల్కాజ్‌గిరి, కంటోన్మెంట్, తిరుమలగిరి, అల్వాల్‌లో వర్షం కురుస్తోంది. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఈ మేరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలంటూ.. జీహెచ్ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది. కాగా, జీహెచ్ఎంసీ, హైడ్రా మాన్సూన్ బృందాలు సహాయక చర్యలకు సిద్ధం అవుతున్నాయి. నగరంలో ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# యూరియా కోసం రైతుల పోరాటం

## బీబీపేటలో పోలీస్ స్టేషన్‌లో టోకెన్ల పంపిణీ



**ప్రజా దీవెన, కామారెడ్డి, :** కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట శనివారం యూరియా కోసం రైతుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వందల మంది రైతులు ఒకేసారి పంపిణీ కేంద్రానికి వచ్చారు. వారిని పోలీసులు అదుపు చేయలేకపోయారు. ఒక దశలో పోలీసులపైనా అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించి.. పోలీసుల సమక్షంలో టోకెన్లు అందజేశారు. అనంతరం పీఏసీఎస్ వద్ద 930 యూరియా బస్తాలను రైతులకు అందించారు. పోలీస్ స్టేషన్ వద్ద టోకెన్లు తీసుకునే సమయంలో మల్కాపూర్‌కు చెందిన రైతు అంబల్ల చిన్నరేకయ్య ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఆందోళన నెలకొంది. ఆయన్ను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఆయన కోలుకున్నట్లు స్థానికులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు రప్పించి టోకెన్లు ఇవ్వడం ఏంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని అదుపులోకి తేవడానికి తాము పోలీస్ స్టేషన్‌కు రప్పించామని పోలీసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. మెదక్ జిల్లా చేగుంటలోని రైతు వేదిక వద్ద వర్షంలో సైతం అన్నదాతలు బారులు తీరారు. చేగుంట రైతు వేదికకు 1500 వందల యూరియా బస్తాలు వచ్చాయన్న సమాచారంతో రైతులు భారీగా తరలివచ్చారు. తిండీతిప్పలు మాని యూరియా కోసం వస్తే.. ఒకే బస్తా ఇస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

**క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట**

**కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు**

**22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల**

**భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందన్న ప్రధాని మోడీ**



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపుర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పుర్ చేరుకుంటారు.

# నేపాల్ ప్రధాని సుశీల కర్కికి మోడీ అభినందనలు

**ప్రజా దీవెన, ఇంఫాల్ :** నేపాల్ తొలి మహిళా ప్రధానమంత్రిగా నియమితులైన సుశీల కర్కి కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఆమె నియామకం మహిళా సాధికారతకు ఒక ఉజ్వల ఉదాహరణ అని అన్నారు. నేపాల్ భారత్‌కు సన్నిహిత దేశమని, 140 కోట్ల భారత ప్రజానీకం తరఫున ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నానని మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో మాట్లాడుతూ ప్రధాని అన్నారు.

# రేణు అగర్వాల్ హత్య కేసులో పురోగతి

**ఇద్దరు నిందితులను పట్టుకున్న పోలీసులు**

**పనికి పెట్టుకునే ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కమిషనర్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నగరంలో సంచలనం సృష్టించిన కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను రాంచీలో పట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి మీడియాకు వివరించారు. హత్య అనంతరం నిందితులు క్యాబ్‌లో రాంచీకి పరారైనట్లు చెప్పారు. హఫీజ్‌పేట నుంచి సికింద్రాబాద్ వెళ్లి అక్కడి నుంచి రైలులో రాంచీకి వెళ్దామనుకున్నారనీ.. అయితే అక్కడ పోలీసుల కదిలికలు చూసి క్యాబ్ తీసుకుని పరారయ్యారని వివరించారు. ఈ హత్యక్రమంలో సిపి పలు సూచనలు చేశారు. ఇంట్లో ఎవరినైనా ఇంట్లో పనికి పెట్టుకునే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సూచించారు. వారి నేపథ్యం గురించి ఆరా తీయాలని పేర్కొన్నారు. మొత్తం 7 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారని చెప్పారు. రోల్డ్ గోల్డ్ నగలు చూసి ఇంట్లో భారీగా బంగారం ఉందని నిందితులు భావించారని తెలిపారు. కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ దారుణ హత్యకు గురయ్యారు. ఇంట్లో వంట మనిషిగా పనిచేస్తున్న యువకుడు.. మరొకరు కలిసి ఆమెను చేతులు, కాళ్లు తాళ్లతో కట్టేసి.. చిత్రహింసలు పెడుతూ.. తలపై కుక్కర్‌తో కొట్టి హత్య చేశారు. నగదు, బంగారం దోచుకెళ్లారు. హత్య చేశాక.. అదే ఇంట్లో తాపీగా స్నానం చేసి.. యజమానికి చెందిన ద్విచక్ర వాహనంపైనే పరారయ్యారు. కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో బుధవారం సాయంత్రం ఈ దారుణం చోటుచేసుకుంది. దీనిని సవాల్‌గా తీసుకున్న పోలీసులు నిందితులను పట్టుకున్నారు.

# పాడుబడ్డ పాఠశాలలో మత్తుపదార్థాల తయారీ

**దాడిచేసి పట్టుకున్న ఈగిల్ టీమ్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు-చేసిన ఈగల్ టీమ్ మరో భారీ మత్తు పదార్థాల రాకెట్ గుట్టును రట్టు చేసింది. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో మత్తు పదార్థాల తయారీ కేంద్రంపై దాడి చేసింది. పాత పాఠశాల భవనంలో ఆల్ఫాజోలం అనే మత్తు పదార్థాన్ని తయారు చేస్తున్న ముఠాను ఈగల్ టీమ్ పట్టుకుంది. మత్తు మందు తరలిస్తుండగా.. నలుగురు సభ్యులతో కూడిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. పాఠశాల నుంచే వీరంతా దందా కొనసాగిస్తున్నారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో రూ.కోటి విలువైన 7 కిలోల అల్ఫాజోలం, అల్ఫాజోలం తయారు చేసే యంత్రాలు, ముడి సరకును స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు- రూ.20 లక్షల నగదు, కల్లులో కలిపే పౌడర్‌ని కూడా సీజ్ చేశారు.

# మణిపూర్ మరో మణిహారం

- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ బాధితులకు పరామర్శ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ





**ప్రజా దీవెన, ఇంఫాల్ :** మణిపుర్ పేరులోనే మణి ఉందని, అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్‌ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ. 7వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్‌లో రావడం సా ధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్‌కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ.8 వేల కోట్ల తో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నా యని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవత రించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాప ఓన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించకుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్‌లో చెలరేగిన అల్లర్లలో 250మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

## దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

- యువత భాగస్వామ్యం కావాలి
- రూ.9వేల కోట్లతో అభివృద్ధి పనులు
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

**ప్రజా దీవెన, గ్యాంగ్‌టక్ :** దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోడీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమవుతాయని, పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ- ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని మోడీ వివరించారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు. కఠినమైన భూభాగంతో అనేక సవాళ్లను అధిగమించి నిర్మాణం పూర్తి చేశారని మోడీ కొనియాడారు.

# మణిపూర్‌లో ఇప్పుడా పర్యటించేది

**మోడీ పర్యటనపై ప్రియాంక పెదవివిరుపు**



**ప్రజా దీవెన, వయనాడ్ :** జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపుర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్ట కరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ. 8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది.

# పహల్గాం దాడిని అప్పుడే మర్చారా?

**పాక్‌తో మ్యాచ్ ఆడడంపై బాధితుల ఆందోళన**

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** ఆసియాకప్‌లో భాగంగా ఆదివారం భారత్, పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరుగనుంది. అయితే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్ ఆడవద్దని అంటూ పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. చివరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మ్యాచ్ ఆడుతామని బిసిసిఐ ప్రకటించింది. ఈ విషయాన్ని ఐసిసితో పాటు-, ఎసిసి కూడా అంగీకరించాయి. అయితే పహల్గాం దాడి బాధితురాలు ఐషాన్య ద్వివేది ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొందరు క్రికెటర్లకు ఈ మ్యాచ్ ఆడటం ఇష్టం లేదని.. కానీ బిసిసిఐ వాళ్లపై ఒత్తిడి తెస్తోందని వ్యాఖ్యనించారు. అసలు మ్యాచ్‌కి బిసిసిఐ ఒప్పుకోకుండా ఉండదాల్సిందని పేర్కొన్నారు. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలను బిసిసిఐ విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలను కోల్పోయిన వారి కుటుంబసభ్యుల ఆవేదన అప్పుడే మర్చిపోయారా? అని స్పాన్సర్లు, క్రికెటర్లను ప్రశ్నించారు. ఈ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని మళ్లీ ఆ దేశం ఉగ్రవాదులకు పోషించడానకే ఉపయోగిస్తుందని మండిపడ్డారు. మనపై దాడి మనమే వాళ్లను ప్రోత్సాహించినట్లు అవుతుందని అన్నారు. దేశ ప్రజలంతా కలసి మ్యాచ్‌ను వీక్షించకుండా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

# మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి

**సుప్రీం ధర్మాసనం సూచన**

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ దెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమి-టె-డ్ (కఆఈర) లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు- చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# సమాజంలో కుక్కకాటు ఘటనలు పెరిగిపోతున్నాయి

## ప్రజాప్రభుత్వంలో కొత్త పోలీస్ క్వార్టర్ల నిర్మాణం

**24 గంటల పని చేసే పోలీస్ సి బ్బందికి సహాయ సహకారాలు అం దిస్తాం**

**డ్రగ్స్ నిర్మూలనకు జిల్లా కలెక్టర్, ఎస్పీల కృషి అభినందనీయం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెం కటరెడ్డి**



**ప్రజా దీవెన, నల్లగొండ:** రాష్ట్రవ్యా ప్తంగా 232 కోట్ల రూపాయలతో పో లీసు అధికారులు, సిబ్బంది క్వార్ట ర్స్ నిర్మాణం చేపట్టడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెం కటరెడ్డి తెలిపారు. శనివారం నల్గొం డ జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ లో నిర్మించిన ఏ ఆర్ డి ఎస్ పి రెసిడెన్సి క్వార్టర్స్, సీఐ, ఎస్ ఐ క్వార్టర్లను, శిశువిహార్ ను ఆ యన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వ చ్చిన తర్వా త శిథిలావస్థలో ఉన్న పోలీస్ అధి కారులు, సిబ్బంది క్వా ర్టర్స్ ను తొల గించి వాటి స్థానంలో కొత్త క్వార్టర్ల ను నిర్మిస్తున్నామని, ఇందులో భాగంగానే అవసరమై నచోట 232 కోట్ల రూపాయలతో పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం చేపట్టిన ట్లు వెల్లడించారు. ఇంకా ఎక్కడైనా ఇలాంటి స్థితిలో క్వార్టర్స్ ఉన్నట్ల యితే గుర్తించి వాటిని స్థానంలో కొ త్త వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ హౌసింగ్ కా ర్పొరేషన్ ఎండి రమేష్ రెడ్డిని ఆదే శించారు. నల్గొండ జిల్లా డీఎస్పీ కార్యాలయం 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ది అయినందున త్వరలోనే ఈ కా ర్యాలయాన్ని కూలగొట్టి దాని స్థా నంలో కొత్తది మంజూరు చేయిస్తా మని, రాష్ట్ర ముఖ్యమంత్రితో మా ట్లాడి డిఎస్పి కార్యాలయంతో పా టు, ఏ ఆర్ కానిస్టేబుల్ క్వార్టర్స్ శి థిలావస్థలో ఉన్నందున వాటికి కూ డా మంజూరు చేయించడం జరు గుతుందని తెలిపారు. పోలీసు అధి కారులు, సిబ్బంది 24 గంటలు పని చేస్తారని, అలాంటివారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామ న్నారు. హింసను నిర్మించి శాంతియుత వా తావరణం నెలకొల్పడంతో పాటు, సమాజంలో మత్తుమందుల ని ర్మూలన కు పోలీసులు కృషి చేస్తు న్నారని, ప్రత్యేకించి నల్గొండ జిల్లా లో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ మ త్తుపదార్థాల నివారణకు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ రహిత రా ష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ము ఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలి పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, జి ల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐ జి ఇ క్బాల్, ఎం ఎల్ సి నెల్లికంటి స త్యం, స్థానిక సంస్థల ఇంచార్జ్ అద నపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీని వాస్, దేవరకొండ ఏ సి పి మౌనిక, ఇతర పోలీసు అధికారులు, తదిత రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు.

## లోక్ అదాలత్‌లో 71 సివిల్, 15921 క్రిమినల్ కేసుల పరిష్కారం




**ప్రజాదీవెన నల్గొండ :** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ శనివారం జిల్లాలోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ కోసం జిల్లా వ్యాప్తంగా 13 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. ఈ లోక్ అదాలత్ లో 71 సివిల్, 15921 క్రిమినలు, 96 మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 50 బ్యాంక్ కేసులు, 73 సైబర్ క్రైమ్ కేసులు, 35 ట్రాన్స్కో, 10446 ట్రాఫిక్ చాలాన్ కేసులు, మొత్తం 26692 పెండింగ్, ప్రి లిటిగేషన్ కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో ప్రమాద భీమా కేసులలో రూ. 5,00,95,000 నష్టపరిహారం, రూ. 3283184 బాంక్ కేసులలో రుణపరిహారం ఇప్పించారు. సైబర్ క్రైమ్ కేసులో రికవరీ డబ్బులు రూ. 451245 యిప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి పి. పురుషోత్తం రావు, ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్ట అనంత రెడ్డి, మంద నగేష్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణ దాతలు కండి

**ప్రజా దీవెన కోదాడ:** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని యువత రక్తదాన కార్యక్రమం లో చురుకుగా పాల్గొనాలని చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు గుండెపొంగు రమేష్ రక్తదాతలకు పిలుపునిచ్చారు పట్టణంలోని స్థానిక శ్రీకర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వేపల సింగారం గ్రామానికి చెందిన నందిగామ. నాగమ్మ అనే పేషెంట్ కు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా అదే గ్రూప్ చెందినటువంటి కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కుడుముల రాంబాబు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు .

ఈ సందరబంగా రమేష్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానమని యువత రక్తదానం లాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనాలని రక్తదాతలు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం పాండు, కోదాడ నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యెషయా , కస్తాల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలలో అప్రమత్తతతో పాటు కుక్కలకు వాక్సినేషన్, స్టెరిలైజేషన్ అవసరం**

**వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**






**ప్రజా దీవెన, నల్లగొండ :** దేశంలో ఇ టీవల కుక్క కాట్లు పెరిగిపోతున్నా యని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలలో అప్రమత్తతతో పాటు కు క్కలకు వాక్సినేషన్, స్టెరిలైజేషన్ వంటి కార్యక్రమాలు అవసరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రాంనగర్ పార్కులో కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారం భించారు.

హైదరాబాద్ తర్వాత రెండవ అతి పెద్ద కుక్కల దత్తత కార్యక్రమాన్ని నల్గొండ జిల్లాలో నిర్వహించడం ప ట్ల ఆయన అభినందించారు. ఒక వైపు కుక్కల సంతతి పెరగకుండా స్టెరిలైజేషన్ ఇస్తూనే, కుక్కలను కా పాడే ప్రయత్నం చేయాలని, ఎవ రూ కుక్కలకు హాని చేయవద్దని, ఎ ట్టి పరిస్థితిలో చంపకూడదని అ న్నారు. కుక్క కాట్ల పై ఇటీవలి సు ప్రీం కోర్టు స్పందనను ఆయా ప్రస్తా వించారు.

నల్గొండ జిల్లాలో సుమా రు 40 వే ల కుక్కలు ఉన్నట్లు అధికారిక లె క్కల ప్రకారం తెలుస్తున్నదని, అ యితే అమెరికా లాంటి దేశాల్లో కు క్కలను సైతం మనుషుల్లాగా చూ స్తున్నారని, కుక్కలకు కూడా ఎంతో విలువ ఇస్తారని, ప్రత్యేకించి కుక్క లకు ఫైవ్ స్టార్ హొటళ్లు ఉన్నా యని తెలిపారు. కుక్కలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చిన వారిని ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు భవిష్య త్తులో పూర్తి సహకారం ఇస్తామని, ప్రజలు కుక్కల బారిన పడకుండా ఉండేందుకుగాను కుక్కలకు వ్యా క్సినేషన్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని, జిల్లాలోని అన్ని మున్సి పాలిటీలు, పట్టణ ప్రాంతాలతో పా టు, గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన జిల్లా యంత్రాంగానికి సూచించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లా డుతూ ఇటీవల కాలంలో వీధి కు క్కలు కోతులు, పిల్లుల సంఖ్య పెరి గిపోయి వాటి దాడులు ఎక్కువ అ వుతున్నాయని, వాటిని నివారిం చేందుకు కుక్కల దత్తత వ్యాక్సినే షన్స్, స్టరీలైజేషన్ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు మిగి లిపోయిన ఆహారాన్ని వీధుల్లో వే యడం, కుక్కలకు ఆహార పదార్థా లను అందించడం, తదితర కార ణాలవల్ల కుక్కలు మనుషులపై దా డి చేస్తున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో ఆహారాన్ని బయట పడవేయొద్దని కోరారు. కుక్కలను చంపడం నేర మని, అలా కాకుండా కుక్కల సం ఖ్య పెరగకుండా స్టరీలైజేషన్ చే య డం వాక్సినేషన్ చేయడం వంటివి చేపట్టడం జరుగుతున్నదని, కుక్క కొరికిన వారు తప్పనిసరిగా రాబిస్ వ్యాధి సోకకుండా వ్యాక్సినేషన్ వే యించుకోవాలని, పెంపుడు కుక్క లకు ఇండ్లలో వ్యాక్సినేషన్ ఇప్పిం చాలని ఆమె తెలిపారు.

నల్గొండ జిల్లాలో 92000 గృహాలు ఉండగా, సుమారు 5000 కుక్కలు ఉన్నాయని ఒక్కొక్కరు ఒక్కో కుక్క ను దత్తత తీసుకుంటే కుక్కల బెడ ద ఉండదని తెలిపారు. శనివారం నిర్వహించిన కుక్కల దత్తత కార్య క్రమంలో 49 కుక్కలను దత్తత ఇ చ్చినట్లు ఆమె తెలిపారు. మిర్యా లగూడ సబ్ కలెక్టర్ నారాయణ అ మీత్ మాట్లాడారు. జిల్లా ఎస్పీ శర త్ చంద్ర పవార్, మిర్యాలగూడ ఎ మ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డి ఎ ఫ్ ఓ రాజశేఖర్, దేవరకొండ ఏసీపీ మౌనిక, అడిషనల్ రమేష్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రమేష్, మున్సిపల్ కమి ష నర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఇ తర జిల్లా అధికారులు, ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

## లోకదాలత్‌ను సద్వినియోగర్చుకోవాలి

**తుంగతుర్తి కోర్టు న్యాయమూర్తి గౌస్ పాషా**



**ప్రజా దీవెన, తుంగతుర్తి:** జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని తుంగ తుర్తి కోర్టులో శనివారం ఘనంగా ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి కోర్టు జడ్జి గౌస్ పాషా క క్షిదారులను ఉద్దేశించి ప్రసంగించా రు. చిన్నచిన్న తగాదాలతో ఆవేశం తో ఘర్షణలు పడి కొట్టుకొని కేసు ల కు రావడం వల్ల ఇరు పక్షాల వారు ఆర్థికంగా మానసికంగా నష్టపోయి కృంగిపోతారని అన్నారు అందుకే సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు కేసులను త్వరగా పరి ష్కారం చేసి వారి ఆర్థిక భారాన్ని వాళ్ళ సమయాన్ని వాళ్ళ మానసిక స్థితిని కాపాడేందుకు కృషి చూస్తు న్నామని అన్నారు. అదేవిధంగా కోర్టులో గెలిస్తే ఒక్కరే గెలుస్తారని అదే రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే ఇద్దరు గెలుస్తారు అని చెప్పారు. లోకదాల త్ కార్యక్రమంలో కేసుల పరిష్కారా నికి సహకరించిన అందరికీ కృతజ్ఞ తలు తెలిపారు. ఈ సందర్భంగా లోకదాలత్ కార్యక్రమానికి కోర్టుకు హాజరైన కక్షిదారులందరికీ భోజనం మంచినీరు ఏర్పాటు చేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యే షన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞానసుం దర్, వైస్ ప్రెసిడెంట్ కె వెంకటేశ్వర్లు సెక్రటరీ ఎం రవి కుమార్ ట్రెజరర్ బి సతీష్ వజీర్ నాగరాజు చం ద్రమౌ ళి శ్రీనివాస్, తుంగతుర్తి నాగారం సిఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



**శాలిగౌరారం :** విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రెగ్యులరైజేషన్ చేయాలని సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మొలుగూరి కృష్ణ , బొమ్మగోని రాజు డిమాండ్ చేశారు. వారు శనివారం శాలిగౌరారం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ తాము విద్యాశాఖ లో సమగ్ర శిక్షాలో అంకిత భావంతో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులమన్నారు. భావితరానికి బంగారు బాటలు వేసేది విద్య అయినప్పటికి అదే శాఖలో పనిచేస్తున్న మేము కనీస ఉద్యోగ భద్రత లేకుండా నిజ జీవితంలో అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నామన్నారు. ఇప్పటికీ వందలాది ఉద్యోగులు విధులలో ప్రమాదాలతో, అనారోగ్యాలతో ప్రాణాలు కోల్పోయిన కనీసం మట్టి ఖర్చులకు కూడా ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. ఇప్పటి వరకు విధుల్లో ఉండి మరణించిన వారికి ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్షా రాష్ట్రంలోని విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతే కాకుండా సమగ్ర శిక్షాలోనీ ఉద్యోగులు రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు వ్రాత పరీక్షా ద్వారా జిల్లా కలెక్టర్, చైర్మన్ ఉ న్న కమిటీ చే ఇంటర్వ్యూలలో కనబర్చిన ఆధారంగా ఎంపికై వివిధ స్థాయిలలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సి హెచ్ వెంకటకృష్ణ,బంటు వెంకటేశ్వర్లు, మంగ నిరంజన్, బొమ్మరగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నెగంటి రంగయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

**ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతల శంకరయ్య**



**ప్రజాదీవెన నల్గొండ :** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కన్నెగంటి రంగయ్య మరణం ప్రజా ఉ ద్యమాలకు తీరనిలోటని ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల శంకరయ్య అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం యాద్గారి పల్లి గ్రామంలో రంగయ్య అంతిమ యాత్ర నిర్వహించారు. రంగయ్య పార్థివ దేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఐలు జిల్లా కమిటీ తరఫున సంతాపం తెలిపి అనంతరం మాట్లాడా రు. మిర్యాలగూడ మండల ప్రథమ అధ్యక్షులుగా పని చశారని అక్కడ వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలు నిర్వహించడంలో ప్రధమ పాత్ర పోషించాలని గుర్తు చేశారు. జైలు జీవితాన్ని కూడా గడిపి మిర్యాలగూడ చుట్టుపక్కల గ్రామాల ప్రజల పక్షాన నిలబడి వ్యవసాయ కూలీరెట్ల పెంపు కోసం, అదేవిధంగా వివిధ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక అభ్యర్థుల ఓటమికి, ప్రజాతంత్ర వామపక్ష అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఎన్నికలో కృషి చేశారని కొనియాడారు. మొదటినుండి కడదాకా అతి సామాన్యమైన జీవితాన్ని కొనసాగిస్తూ పార్టీ క్రమశిక్షణలో మెలిగి జీవించారని వారి మరణం మిర్యాలగూడ వామపక్ష ఉ ద్యమానికి తీరనిలోటు అని అన్నారు.

## ఆలేటి వేదాద్రి కుటుంబాన్ని పరామర్శించిన కోదాడ ఎమ్మెల్యే




**ప్రజా దీవెన కోదాడ:** మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలేటి వేలాద్రి ఇటీవల మరణించారు ఈ సందర్భంగా కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి శనివారం మృతుని నివాస గృహానికి వెళ్లి వేలాద్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అలాగే కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఆమె వెంట టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మున్సిపల్ మాజీ మూడో వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పురుషులతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్య,



**ప్రజా దీవెన, నల్లగొండ:** పురుషుల తో పాటు, మహిళలు ఆర్థికంగా ఎ దిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనా లు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ కాలనీ సమీపంలో ఇం దిరా మహిళ శక్తి కార్యక్రమంలో భా గంగా జిల్లా మహిళా సమాఖ్య, ఇం డియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమి టెడ్ సంయుక్త ఆధ్వర్యంలో సు మారు 5 కోట్ల రూపాయల వ్య యంతో ఏర్పాటు చేయనున్న మ హిళా శక్తి పెట్రోల్ పంపు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుకొస్తున్నారని, తాను 2004 సంవత్సరంలో శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఒక్కో గ్రామంలో స్వయం సహాయక మహిళా సం ఘాలకు 15 కోట్ల వరకు రుణాలు ఇప్పించడం జరిగిందని మంత్రి గు ర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం మహి ళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తు న్నదని, అన్ని పథకాల లబ్ధిని మహి ళలకి ఇస్తున్నదని, ముఖ్యంగా ఉచి త విద్యుత్తు, ఉచిత బస్సు, ఇంది రమ్మ ఇండ్లు, సన్న బియ్యం వంటివి ఉదాహరణగా చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు కలిసి కట్టుగా పని చేసుకోవాలని కోరారు. ఎస్ఎల్బీసీ వద్ద ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ భవిష్యత్తులో బాగా నడుస్తుందని, మెడికల్ కళాశాల పక్కనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, నర్సింగ్ కళాశాల, ఇటు హైదరాబాద్ రహదారికి నాగార్జున సాగర్ రహదారికి చేరువలో ఉండ టం, పెట్రోల్ పంపు తో పాటు, ఏవి చార్జింగ్ మిషన్, కేఫ్ టేరియా, సూ పర్ మార్కెట్ వంటివి ఇక్కడ బాగా నడుస్తాయని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆ సుపత్రిని ప్రైవేట్ ఆస్పత్రికి మంచి వైద్య సేవలు అందిస్తున్నదని, ఇటీ వలే ఏఐజి ఆసుపత్రి ప్రభుత్వవైద్య కళాశాల తో పాటు, జిజిహెచ్ ను ద త్తత తీసుకున్నదని, కనగల్ లో పి హెచ్ డి లో గ్లూకోమా సెంటర్ ఏ ర్పాటు చేశామని, మహిళల ద్వారా కట్టంగూరు మండలం అయిటిపా ములలో సోలార్ విద్యుత్ యూని ట్లు ఏర్పాటు చేశామని ఈ సంద ర్భంగా ఆయన తెలిపారు. మహిళలు బాగా పనిచేస్తే ఆర్థికంగా పురుషులతో పాటు, సమానంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెం దుతుందని తెలిపారు. సెర్ప్ సి ఈ ఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మ హిళా స్వయం సహాయ సంఘాల కు 20వేల కోట్ల రూపాయల రుణా లు ఇస్తున్నామని, చిన్న సంఘాల ద్వారానే మహిళల్లో ధైర్యం వస్తుం దని, ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పు డే మహిళ ముందడుగు వేస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని స్వయం సహాయక మహిళా సంఘాలలోని సభ్యులకు ప్రతి ఇంటికి రుణం వెళ్లే విధంగా చూడాలని అన్నారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతలను మహిళలకు అప్ప గించగా, రాష్ట్రవ్యాప్తంగా 30 కోట్ల ఆదాయం వస్తే నల్గొండ జిల్లా లో కోటి 40 లక్షల రూపాయల ఆ దాయం వచ్చిందన్నారు. ధాన్యం కొనుగోలులో సైతం 80 కోట్ల రూపా యల ఆదాయాన్ని స్వయం సహా యక మహిళా సంఘాలు రాష్ట్రం లో ఆదాయం అర్జించారని, ప్రభు త్వము మహిళల కోసం ప్రవేశపె డుతున్న పథకాలన్నీ సద్వినియో గం చేసుకోవాలని కోరారు. దీంతో పాటు ఆరోగ్యం, పిల్లల చదువు, పౌ ష్టికాహారం అందించాలని, గ్రామాల లో గృహహింసకు వ్యతిరేకంగా మ హిళలకు తోడుగా నిలవాలని, ఆ రోగ్యం, సామాజిక భద్రత చూసు కోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లా డుతూ ఇప్పుడిప్పుడే మహిళలు వాణిజ్య, వ్యవసాయ రంగాలలో ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళా స్వయం సహాయక సం ఘాలకు ఇచ్చిన పెట్రోల్ పంపును సక్రమంగా నిర్వహించుకోవాలని, నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు మూడవదని, మరో మూడు పెట్రోల్ పంపులు జిల్లాకు మంజూరు అయ్యాయని తెలిపా రు. ఐ ఓ సి ఎల్ జనరల్ మేనేజర్ సుదీ ప్ రాయ్, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి మాట్లాడారు. స్థానిక సంస్థల ఇంచా ర్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అ మిత్, రెవెన్యూ అదనపుకలెక్టర్. జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ అశో క్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూ పూడి రమేష్ ,డిసిసిబి డైరెక్టర్ సం పత్ రెడ్డి ,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ,ఈ కార్యక్రమానికి హా జ రయ్యారు. ఈ సందర్భంగా మం త్రి ఫిష్ ఔట్లెట్ ను ప్రారంభించారు.



# 'కియోస్క్' యంత్రాలతో భక్తులకు ఆలయ సేవలు సులభతరం

## యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవో, ఐఏఎస్ అధికారి వెంకటరావు



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం నుండి అందుబాటులోకి వచ్చిన 'కియోస్క్' యంత్రాల ద్వారా ఆలయ సేవలు భక్తులకు అందించడానికి మరింత సులభతరం అవుతుందని ఆలయ ఈవో, ఐఏఎస్ అధికారి వెంకటరావు పేర్కొన్నారు. ఆలయానికి కెనరా బ్యాంక్ విరాళంగా ఇచ్చిన రూ. 10 లక్షల విలువైన ఆరు కియోస్క్ యంత్రాలను ఆలయ అధికారులు శనివారం నుండి భక్తులకు అందుబాటులోకి తెచ్చారు. ప్రసాద విభాగంలో మూడు యూనిట్లు, అద్దె గదులు, డోనర్ సెల్, వ్రత మండపంలో ఒక్కో యూనిట్ చొప్పున ఏర్పాటు చేసిన కియోస్క్ యంత్రాల పనితీరును ఈవో క్షేత్రస్థాయి-ంలో పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంకటరావు మాట్లాడుతూ.. కియోస్క్ యంత్రాల వినియోగం వల్ల భక్తులు దర్శన టికెట్లు, వ్రత టికెట్లు, ప్రసాదం టికెట్లతో పాటు ఆలయంలో నిర్వహించే అన్ని రకాల పూజలు, కైంకర్యాలకు సంబంధించిన టికెట్లను డిజిటల్ పేమెంట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. తద్వారా భక్తులు ఆయా టికెట్ల కోసం గంటల తరబడి క్యూలైన్లు, కౌంటర్ల వద్ద పడిగాపులు పడాల్సిన అవసరం తప్పుతుందన్నారు. అంతేకాకుండా కియోస్క్ యంత్రాల వినియోగంతో భక్తులకు వెయిటింగ్ ఇబ్బందులు తప్పడమే కాకుండా నిర్వహణలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. కియోస్క్ యంత్రాలను ప్రవేశపెట్టడం ద్వారా ఆలయ సేవల్లో ఆధునీకరణ దిశగా తొలి అడుగు పడిందని, రానున్న రోజుల్లో డిజిటల్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో తెచ్చి ఆలయ సేవలను పూర్తిగా ఆధునీకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి కియోస్క్ యంత్రాలను విరాళంగా ఇచ్చిన కెనరా బ్యాంక్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ, ఏఈవో జూషెట్టి కృష్ణ గౌడ్, ఆలయ అధికారి అశ్వినీ, కెనరా బ్యాంక్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# విద్యాశాఖలో అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి

## అక్రమ డిప్యూటేషన్లు చేసిన డీఈవో పై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్

## జిల్లా కలెక్టర్ స్పందించి డిప్యూటేషన్ లను రద్దు చేయాలని డిమాండ్



**ప్రజాదీవెన నల్గొండ :** నల్లగొండ జిల్లాలో విద్యాశాఖ లో అక్రమ డిప్యూటేషన్ లకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ లు ఆరోపించారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో సుమారు గా 18 మంది ఉపాధ్యాయులను అక్రమంగా వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో జీ.వో నెంబర్ 25 కు భిన్నంగా జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థుల భవిష్యత్తును పక్కన పెట్టి ఉపాధ్యాయుల స్వప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలో అవసరం ఉన్నప్పటికీ వారిని అక్కడ పని చేనియకుండా పీ.ఏ.పల్లి, చందంపేట, నాంపల్లి, కొండమల్లేపల్లి, శాలిగౌరారం, అడవిదేవుల పల్లి, చండూరు, నార్కెట్పల్లి, గుర్రంపోడు మొదలైన మండలాల నుండి నల్లగొండకు దగ్గరగా ఉన్న పాఠశాలలకు అవసరం లేకున్నప్పటికీ డిప్యూటేషన్ వేశారని పేర్కొన్నారు. ఉదాహరణకు నాంపల్లి మండలంలోని నర్సింహుల గూడెంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండవలసింది ఉన్నది. వారిలో ఒకరిని డిప్టేషన్ వేశారు. అది కూడా ఒక ప్రధానోపాధ్యాయు రాలను అనారోగ్యం పేరుతో ఈ విధంగా వేయటం ఏమిటని, మా ప్రధానోపాధ్యాయురాలు మాకే పంపించాలని గత సోమవారం రోజు గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు నర్సింలగూడం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు వచ్చి విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన కలెక్టర్, డీఈఓ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆ ఉపాధ్యాయురాలును నరసింహుల గూడానికి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే డీఈఓ ప్రొసీడింగ్ నెంబర్ 3327/బి2-2025 పేరుతో ఈనెల 9న ఆర్డర్ ఇచ్చి వెనక్కు పంపించారు. అదే రోజు అదే ఆర్డర్ ను అబియన్స్ లో పెట్టి మరల కలెక్టర్ అప్రూవల్ తో వారు ఇంకొక ఆర్డర్ ఇచ్చి పులిపలుపులో పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఒకే రోజు రెండు భిన్నమైన ఆర్డర్లు ఇవ్వడం! ఒకటేమో నర్సింల గూడెంకు వెళ్ళమని, రెండోది పులిపలుపుల లో ఆమె సేవలు అవసరం లేకున్నా అక్కడికి తిరిగి పంపడం వెనుక రాజకీయ పలుకుబడి ఉందని, ఇలాంటివి అధికారులు మానుకోవాలని పేద విద్యార్థుల కోసం పనిచేయాలని, విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి ప్రకారం ఎక్కడైతే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నప్పుడే సర్దుబాటు చేయాలి కాని అవసరం లేకున్నా ఉపాధ్యాయుల స్వప్రయోజనాల కోసం వేస్తున్న డిప్టేషన్లు రద్దుచేసి పేద విద్యార్థులు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్దుబాటు జీ.వో 25 ను పాటించాలని లేదంటే విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహులగూడెం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, మారుపాక కిరణ్, ధీరావత్ వీరన్న నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మైదానాల్లో నిరంతర క్రీడాకార్యక్రమాలు

## జాతీయ అంతర్జాతీయ పోటీలు నిర్వహించే సంస్థలకు సహకారం

## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మ న్ శివసేన రెడ్డి



**ప్రజా దీవెన, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని మైదానాలు నిరంతరం క్రీడా కార్యక్రమాలతో కళకళలా డే విధంగా తెలంగాణ స్పోర్ట్స్ అథా రిటీ చొరవ తీసుకుంటుందని తెలం గాణ స్పోర్ట్స్అథారిటీ చైర్మన్ శివసే న రెడ్డి అన్నారు. శనివారం గచ్చిబౌ లి ఇండోర్ స్టేడియంలో ఏమికల్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జ రుగుతున్న మొదటి ఆసియన్ టై క్వాండో ఓపెన్ ఇంటర్నేషనల్ ఛాం పియన్ షిప్ ను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా శివసేనరెడ్డి మాట్లా డుతూ భారత దేశంలో పుట్టిన అనే క ప్రాచీన క్రీడల నుండి ఏర్పడే మా ర్షల్ ఆర్ట్స్ క్రీడలని, ఆసియా దేశా ల్లో మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ కు అత్యం త ఆదరణ ఉందన్నారు. సెల్ ఫోన్, లాప్ టాప్లతో సామాజిక మాధ్యమా ల ఒరవడిలో కొట్టుకుపోతున్న వి ద్యార్థులు యువత డ్రగ్స్ గంజాయి కి బానిసలుగా మారుతున్న నేప థ్యంలో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ వారిలో యువతలో ఆత్మరక్షణకే కా కుండా ఆత్మవిశ్వాసము పెంపొందిం ప చేస్తాయన్నారు. ఆతిథ్యానికి మారుపేరైన హైదరా బాద్ నగరంలో జాతీయ అంతర్జా తీయ పోటీలు నిర్వహించే సంస్థ ల కు తెలంగాణ క్రీడా శాఖ అవసర మైన మద్దతు తెలుపుతుందన్నా రు. ఒక స్పష్టమైన సమగ్రమైన నూతన క్రీడ విధానాన్ని ప్రకటించి దాని పటి ష్టంగా అమలు చేస్తున్నామని ఆ యన అన్నారు. సమాజంలోని అ న్ని వర్గాలు క్రీడల్లో భాగస్వామ్యం అయ్యే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 13, 14 తేదీల్లో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జ రుగుతున్న ఈ క్రీడా పోటీల్లో ఆసి యా కు చెందిన 8 దేశాల నుండి దాదాపు 1,000 మంది టైక్వాండో క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎమికల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ వీణా వాహిని, ఇంటర్నేషనల్ టైక్వాండో మాస్టర్ జయంత్ రెడ్డి, టోర్నమెంట్ నిర్వా హకులు రవికుమార్, నరేష్, చం దు, ఖాన్ సాహెబ్, ప్రేమ్ కుమార్ గౌడ్, సురేష్,ప్రేమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మెయిన్ రోడ్డు గుంతలపై తక్షణమే అధికారులు స్పందించాలి



**ప్రజా దీవెన.. తుంగతుర్తి :** తుంగతుర్తి మెయిన్ రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రమాదాలు జరిగి ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు న్యాయవాది అన్నపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. శనివారం మెయిన్ రోడ్డు పై ఏర్పడిన గుంతల వద్ద నిలబడి నిరసన తెలుపుతూ మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతల మయంగా మారిన రోడ్డు వాహనదారులను ఎత్తి వేతలతో నడుము డిస్కులు దెబ్బ తిని నడుము నొప్పి బారిన పడుతున్నారని ఈ విషయంపై తాను గతంలో లిఖితపూర్వక ఫిర్యాదులు చేశానని అన్నారు. తమ ఫిర్యాదుల ఫలితంగా వెంటనే రోడ్డు మరమత్తులు చేయాలనీ ఆదేశించారని రోడ్డు పరిశీలనకు ఎగ్జిటివ్ ఇంజనీర్ సూర్యాపేట జిల్లా , డి ఈ, ఏఈ , అధికారులు ఈ నెల 3 వ తారీఖున బహిరంగ విచారణ చేశారు అని అన్నారు. నాలుగు రోజుల్లో పని ప్రారంబం చేస్తామని చెప్ప డం జరిగిందని అన్నారు. ఏ రోజు ఫోన్ చేసిన రేపు చేస్తామని చెబుతున్నారనిల కానీ చేయడం లేదని అన్నారు. అందుకే ప్రభుత్వానికి మరోకసారి విజ్ఞప్తి చేస్తున్నామని వెంటనే పనులు ప్రారంబించాలని అధికారులను డిమాండ్ చేశారు . తుంగతుర్తి మెయిన్ రోడ్డు విషయాన్ని మరో మారు రాష్ట్ర ముఖ్య మంత్రి, ఉమ్మడి జిల్లామంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తోపాటు, జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం : సివిల్ జడ్జి కే సురేష్



**ప్రజా దీవెన కోదాడ:** రాజీమార్గమే రాజమార్గమని లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీపడి ఇరుపక్షాలు తమ సమయాన్ని డబ్బుని ఆదా చేసుకోవచ్చని కోదాడ సీనియర్ సివిల్ జడ్జ్ కే సురేష్ అన్నారు శనివారం కోదాడ పట్టణములోని కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అగాలత్ కార్యక్రమానికి ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు విరుపక్షాలు లోకదాలత్ తమ కేసులు రాజీపడటం ద్వారా సమయం డబ్బు ఆదావుతుందని తెలిపారు కోర్టు చుట్టూ తిరిగే తమ అమూల్యమైన సమయం కూడా కలిసొస్తుందని తెలిపారు క్షణకావేశం లో చేసిన తప్పులు సరి చేసుకోవటానికి లోక్ అదాలత్ లు రాజీమార్గమని తెలిపారు కక్షిదారులు మంచి జీవన విధానాన్ని కొనసాగిస్తూ నేరాలకు దూరంగా సక్రమమైన మార్గంలో వెళ్లాలని కోరారు బార్అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ భవ్య ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఎండి ఉమర్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్డి జాకియా సుల్తాన్ ,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సిహెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ,, లోక్ అజాల సభ్యులు తమ్మినేని హనుమంతరావు ,కోడూరు వెంకటేశ్వరరావు, టి సీతారామరాజు, జె శివకృష్ణ, సీనియర్ న్యాయవాదులు ఎస్ రాధాకృష్ణమూర్తి, సిలువేరు,వెంకటేశ్వర్లు ,గట్ల నరసింహారావు, ఈదుల కృష్ణయ్య, నాగుబంటి కృష్ణమూర్తి నవీన్, చలం ,కే మురళి, గోవర్ధన్, హేమలత, ఏపీపీ గౌస్ పాషా, కోర్టు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు లోక్ అదాలత్ ద్వారా శనివారం పరిష్కారమైన కేసులు వివరాలు చెక్కు కేసులు 11 డివిసి కేసులు 5 బ్యాంకు కేసులు 19 ద్వారా 1,51, 558 రూపాయలు బిఎస్ఎల్ కేసులతో ఐదు సివిల్ కేసులు 13 క్రిమినల్ కేసులు రాజీపడినవి 51 నేరం ఒప్పుకున్నవి 41 కేసులు ద్వారా 1,11,050 రూపాయలు పిట్టి కేసుల ద్వారా ఫైన్ 5, 93, 280 రూపాయలు వసూలు జరిగి కేసులు పరిష్కరించాయని మండల లీగల్ సర్వీస్ కమిటీ తెలిపింది.

# ఆయుర్వేదం మన ప్రాచీన వైద్యవిజ్ఞానం మాత్రమే కాదు, భారతీయ జీవన విధానంలో పూర్తి ఫిలాసఫీగా చూడాలి

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యా ఖ్య,





**ప్రజా దీవెన, హైదరాబాద్:** ఆయు ర్వేదం మనప్రాచీన వైద్యవిజ్ఞానం మాత్రమే కాదని, భారతీయ జీవన విధానంలో వెల్‌నెస్, ఫిజికల్ మెంట ల్ బ్యాలెన్స్ కు సంబంధించిన కంప్లీ ట్ ఫిలాసఫీ గా మనందరం చూడా ల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. నేను ఆయుర్వేద వై ద్యం తప్ప ఇంటర్ పూర్తయ్యే వర కు కూడా ఆలోపతి టాబ్లెట్ వేసుకొ లేదని, అదే యుర్వేదానికి ఉన్న గొ ప్పతనమని గుర్తు చేశారు. కానీ ఇ టీవల కాలంలో ఆయుర్వేదం కను మరుగయిందని, మోదీ ప్రధాన మంత్రి అయిన 2014 తర్వాత ఆ యుర్వేదానికి ప్రాధాన్యత పెరిగింద న్నారు. వేల ఏళ్ల క్రితం ప్రపంచం కనీ సం ఊహించలేని వైద్య విజ్ఞానం మన భారతదేశం సొంతమని, వేల ఏళ్ల క్రితమే ఆపరేషన్లు, కృత్రిమ అ వయవాలు, టాక్సికాలజీ, డయా గ్నస్టిక్ టెస్టులు, కాటరాక్ట్ ఆపరేష న్లు చేసిన ఘనమైన చరిత్ర మన ద ని, అందుకు మనందరం గర్వపడా లని ఆకాంక్షించారు. జాతీయ ఆ యుర్వేద సదస్సు 2025 లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన ప్రసంగం యావత్తు ఆయన మాటల్లోనే...

ఈ సందర్భంగా విశ్వ ఆయుర్వేద పరిషత్, తెలంగాణ చాప్టర్ వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. 3 దశాబ్దాలుగా ఆయుర్వేదంపై ప్ర జల్లో చైతన్యాన్ని కలిగించడంతో పాటుగా ఈ ప్రాచీన భారత వైద్య వి జ్ఞానాన్ని తర్వాతి తరాలకు అం దిం చేందుకు అందిస్తున్న ప్రయత్నం ప్ర శంసనీయం. చరకుడు, సుశ్రుతు డు, వాగ్భట్టు వంటి ఎందరో మహా నుభావులు ఈ ప్రాచీన భారత వి జ్ఞానం ద్వారా నాటి సమాజానికి వై ద్యం చేశారు. చరక సంహిత, సు శ్రుత సంహిత వంటి గ్రంథాలు.. వై ద్యం, ఆపరేషన్లు మొదలైన వాటి లో యావత్ ప్రపపంచానికి మార్గ దర్శనం చేశాయి. 'ఫాదర్ ఆఫ్ సర్జరీ' అయిన సుశ్రు తుడు నాటి కాలంలోనే ఆపరేషన్ల ను చేస్తే చరకుడు ఫిజియాలజీ గు రించి, వివిధ థెరపీల గురించి సమ స్త మానవాళికి జ్ఞానాన్ని అందించా రు. ఇలాంటి మహనీయుల పరిశోధ నల ఫలితంగానే నాటినుంచి నేటి వరకు వైద్య రంగంలో, చికిత్సా రం గంలో భారతదేశం ఉన్నతమైన స్థా నంలో కొనసాగుతోంది. ఇలాంటి గొ ప్ప వైద్య విజ్ఞానాన్ని మరింత ప్రో త్సహించే విషయంలో గత ప్రభు త్వాలు పెద్దగా ఆసక్తి చూపలేదు. ఆయుర్వేదాన్ని ఓ పాత కాలపు వైద్యంగా, పనికి రానిదిగా.. చూశా రు. కానీ, గత 11 ఏళ్లలో మన ఆ యుర్వేదం పొటెన్షియల్ ప్రపంచా నికి మరోసారి తెలిసింది. ఆయుర్వేదానికి ఘనమైన గత ప్రా భవాన్ని అందించేందుకు మోదీ ప్ర భుత్వం పనిచేస్తోంది. మనమంతా గర్వపడేలా ఆయుర్వేదాన్ని మళ్లీ వినియోగంలోకి తీసుకొచ్చి.. 'వెల్ నెస్' విషయంలో భారతదేశాన్ని ప్ర పంచానికి హబ్ గా మారుస్తోంది.

ఆయుర్వేదం అంటే చెట్లు, మూలిక ల ద్వారా మందులు ఇవ్వడం మా త్రమే కాదు. యోగా ద్వారా శారీరక, మానసిక సమతుల్యతను పంచ డం కూడా ఆయుర్వేదమే. ఇవాళ్టి ఈ కాన్ఫరెన్స్ థీమ్ అయిన 'ఏన్షి యంట్ ఇన్‌సైట్స్ – మోడ్రన్ అడ్వా న్స్‌మెంట్స్' మోదీ నేతృత్వంలో కేం ద్ర ప్రభుత్వం ద్వారా ఆయుర్వేద పునర్వైభవం కోసం జరుగుతున్న ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ దిశగా 2014లో మోదీ ప్రభు త్వం మొదట ఆయుష్ మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసింది. ప్రధాన మంత్రిగా బాధ్యతలు తీసుకున్న 6 నెలల్లోనే ఈ విషయంలో మోదీ ఆ యుర్వేదానికి, యోగాకు సరైన గు ర్తింపు తీసుకొచ్చేందుకు తానే 'అం బాసిడర్' బాధ్యతలు తీసుకున్నా రు. ప్రపంచదేశాలను ఒప్పించి జూ న్ 21ను అంతర్జాతీయ యోగా ది నోత్సవంగా నిర్వహించేలా చొరవతీ సుకున్నారు. 177 దేశాలు ఇవాళ్టికీ అధికారికంగా 'యోగా డే'ను నిర్వ హిస్తున్నారు. యావత్ ప్రపంచాన్ని కరోనా మహమ్మారి భయపెడుతు న్న సమయంలోనూ యోగా ద్వారా మనకు ఎంత భరోసా కలిగిందనేది మీ అందరికీ తెలుసు. అంతే కాకుం డా కరోనా సమయంలో భారతీయ సాంప్రదాయ వైద్య విధానాలకు రె మెడీస్ గా, హీలర్స్ గా ప్రపంచవ్యా ప్త గుర్తింపు లభించింది. అనేక దేశా లకు పంపించి తమ సాంప్రదాయ వైద్య విధానము యొక్క ప్రాముఖ్యా తను తెలియజేస్తుంది కరోనా సంద ర్భంలో ప్రతి ఇంట ఈ వైద్యాన్ని వా డారు కరోనా సమయంలో భారత దేశం లో వస్తే 50 కోట్ల మంది చనిపోతా రని ఎన్నో మాటలు మాట్లాడారు అవమానించారు ఆరోజు అమిత్ షా గారి ఆధ్వర్యంలో నేనే ఆ టా స్కోఫోర్స్ కు బాధ్యత వహించాను. ఆరోజు 140 కోట్ల మంది ప్రాణాల్ని కాపాడిన వైద్య విధానమే ఆయు ర్వేదం. పసుపు వినియోగం పెరగ డం, తిప్పతీగ (గిలోయ్) ద్వారా.. ఇమ్యూనిటీ పెంచుకోవడం వంటి వాటిని ప్రపంచవ్యాప్తంగా అనుస రించారు. అది ఆయుర్వేదాన్ని, యో గాను ప్రమోట్ చేయడంలో మోదీ సర్కార్ కమిట్‌మెంట్‌కు ఒక ఉదా హరణ మాత్రమే. అంతే కాదు ఆత్మ నిర్భర్ భారత్, 'వికసిత్ భారత్ – 2047'లక్ష్యాల్లోనూ ఆయుష్ మం త్రిత్వ శాఖ ఓ ప్రధానమైన మైన భూమిక పోషించనుంది. ఆయుర్వేదానికి ప్రాచుర్యం కల్పించ డం మాత్రమే కాదు. ఈ విషయం లో సృజనాత్మకతను, పరిశోధనల ను ప్రోత్సహిస్తూ.. భారతదేశాన్ని గ్లోబల్ వెల్‌నెస్ కేంద్రంగా మార్చడం లో విశేషమైన ప్రయత్నం జరగనుం ది. ఇందులో మీ అందరి భాగస్వా మ్యం చాలా అవసరం. దాంట్లో భా గంగానే ఆయుర్వేదంలో ఒక భాగ మైన యోగ ప్రపంచానికి అందిం చాం. నేటి యువతరానికి ఆలోచ నలకు అనుగుణంగా యోగాను ఆయుర్వేదాన్ని సులభమైన పద్ధ తిలో ఈ ప్రపంచానికి అందించే వి ధంగా మోడీ ప్రభుత్వం కృషి చేస్తుం ది. కానీ నేడు బహుళ జాతి కంపెనీ లు అలోపతి మందుల కంపెనీలు ఆయుర్వేదాన్ని పద్ధతుల్ని యోగా ని అణిచివేసేందుకు ప్రయత్నం చే స్తున్నాయి. ప్రస్తుతం మనకు ఇదొక సవాల్ దీ న్ని తిప్పి కొట్టాలి ఈ సమయంలో మన సాంప్రదాయ వైజ్ఞానిక విద్యని యోగాను కాపాడుకోవాలి. ఆయు ర్వేదానికి వ్యతిరేకంగా ఒక లాబీ ప్ర పంచంలో నడుస్తుంది. ఈ లాబిని తట్టుకొని ఆయుర్వేదానికి ప్రాధాన్య త తీసుకురావాలంటే మనం సమర్థ వంతంగా తిప్పి కొట్టాలి. రాజకీయా లకు సంబంధం లేకుండా యోగాను ఆయుర్వేదాన్ని మనం కాపాడుకో వాలి మన బాధ్యత దానికి మోడీ ప్రభుత్వం అండగా ఉంటుంది

మీరందరు డాక్టర్స్ నేను డాక్టర్ను కాబట్టి ఉపాధి కోసం పనిచేయాల ని ఆలోచనాలిని పక్కన పెట్టి ఇది మన దేశ సంపద ఇది మన జీవన విధానం భారతీయ వైద్యం అని మ న భావితరాలకు దీన్ని అందిం చాల నే సంకల్పం తో పని చేయాలి. ఆయుర్వేదాన్ని కాపాడుకుంటూ ఆ యుర్వేదాన్ని మనందరికీ అందిస్తు న్న ఎంతోమంది గురువులు మహా నుభావులకు అండగా నిలబడాలి

రామ్ రాందేవ్ బాబా లాంటి వాళ్లు కొన్ని మందులు తీసుకొస్తే దానిపై సుప్రీంకోర్టులో కేసులు వేసి అడ్డుకు నే ప్రయత్నం చేసారు. ఇలాంటి సమ యంలో మన సంస్కృతిని పరిరక్షిం చుకునే దాంట్లో భాగంగా కచ్చితం గా మనం మాట్లాడాలి మనం అడ్డు కోవాలి వారికి అండగా నిలబడాలి. జూన్, 2016లో, అమెరికా కాంగ్రెస్ లో ప్రధానమంత్రి మోదీ మాట్లాడు తూ యోగా భారతదేశపు ప్రాచీన విజ్ఞానమే అయినా దీనిపై.. మేం 'మేధో సంపత్తి హక్కు' తీసుకోలేదే ని గుర్తుచేశారు.

మానవాళి శారీరక, మానసిక ఆరో గ్యానికి అవసరమైన యోగాను యావత్ ప్రపంచానికి అందించాల న్న లక్ష్యంతోనే తాము IPR తీసు కోలేదన్నారు. శాంతియుత, ఆరోగ్య ప్రపంచ నిర్మాణం కోసం భారతదేశం అందిచిన కానుక 'యోగా' అని చా లా సందర్భాల్లో మోదీ చెప్పారు. ఆయుష్ మినిస్ట్రీ ద్వారా ఆయుర్వే దం, యోగా తోపాటుగా.. నేచురో పతి, యునాని, సిద్ధ వైద్యం, సోవా -రిగ్పా, హోమియోపతి వంటి వాటి కి ప్రోత్సాహం అందిస్తున్నాం. ఇందు కు తగ్గట్లుగా పాలసీల్లో మార్పులు తీసుకొస్తూ జనాల్లో చైతన్యం క ల్పించడం, ప్రజల దైనందిన జీవితం లో ఆయుర్వేదాన్ని ఓ భాగంగా మ లిచేందుకు ప్రయత్నం జరుగుతోం ది.

నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా విశేషమైన పని దేశవ్యాప్తం గా జరుగుతోంది. మన తెలంగాణ లోనూ ఈ NAM మిషన్ కింద

సిద్దిపేట, వికారాబాద్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్ ని ర్మాణం జరిగింది. ఈ కేంద్రాల ద్వా రా యోగా, నేచురోపతి ట్రీట్‌మెంట్ అందిస్తున్నాం. వీటి ఏర్పాటుకు ఆ యుష్ మంత్రిత్వ శాఖ ఒక్కో కేంద్రా నికి రూ. 15 కోట్లు మంజూరుచేసిం ది. రూ. 10 కోట్లు భవనాల నిర్మాణా లు, మౌలికవసతుల కల్పనకు రూ. 5 కోట్లు ఎక్విప్‌మెంట్, నిపుణుల నియామకం కోసం కేటాయిచింది.

మన హైదరాబాద్ లోని రామంత పూర్‌లోనూ ఇలాంటి ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనికి అవసరమైన భూసేకరణను పూర్తిచేసి అవసరమైన DPRను రా ష్ట్ర ప్రభుత్వం అందించాలని ఈ వే దిక ద్వారా కోరుతున్నాను. ఇప్పటికే తెలంగాణలో 420 ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లు ప్రజలకు వై ద్యసేవలు అందిస్తున్నాయి. 440 ఆయుష్ డిస్పెన్సరీల్లో 224 ఆయు ర్వేదం, 122 యునానీ, 94 హోమి యపతి కేంద్రాలున్నాయి. ఇవి కా కుండా 366 NRHM డిస్పెన్సరీలు కూడా తెలంగాణలో ఉన్నాయి. ఇందులో 199 ఆయుర్వేదం 62 యునానీ, 105 హోమియోపతి డిస్పెన్సరీలున్నాయి. మొత్తం 7.5 లక్షల మంది రిజిస్టర్డ్ ఆయుష్ ప్రాక్టీ షనర్లు ఆరోగ్య భారత నిర్మాణంలో పనిచేస్తున్నారు. ఆయుష్ మిని స్ట్రీని బలోపేతం చేసేందుకు, ప్రజా రోగ్య వ్యవస్థ పటిష్టానికి 'హోల్ ఆ ఫ్ గవర్నమెంట్ అప్రోచ్'తో కేంద్ర ప్ర భుత్వం పనిచేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణలో ఆ యుష్ వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు మినిస్ట్రీ ఆఫ్ మైనారిటీ అఫైర్స్.. రూ. 16.05 కోట్లు కేటాయించింది.

కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతు న్న ఇలాంటి వివిధ కార్యక్రమాల కారణంగా 2014లో 3 బిలియన్ డాలర్లున్న (రూ. 26.5 వేల కోట్లు) ఆయుష్ మ్యానుఫాక్చరింగ్ సె క్టా ర్ కేవలం ఒక దశాబ్ద కాలంలోనే.. 8 రెట్లు పెరిగి.. 24 బిలియన్ డాలర్ల కు (రూ. 2.12 లక్షల కోట్లు) చేరు కుంది. భారతీయ లోకల్ మెడిసి నల్ ప్రోడక్ట్స్ తయారీతోపాటుగా.. ఈ రంగంలో స్టార్టప్స్ కారణంగా.. అంతర్జాతీయ వెల్‌నెస్ మార్కెట్లో ఇండియన్ బ్రాండ్స్ కు డిమాండ్ పెరిగింది. అందుకే, ఇవాళ మోదీ నేతృత్వంలో ఆయుర్వేదం భార తదేశపు 'సాఫ్ట్ పవర్'గా.. ప్రపం చ వ్యాప్తంగా 'గుడ్‌విల్'ను పెంచు తూ కల్చరల్ డిప్లమసీకి బాటలు వేస్తోం ది. మన పెద్దలు చెప్పిన 'వసుధైవ కుటుంబకం' నినాదాన్ని మనసా, వాచా, కర్మణా పాటిస్తూ ప్రపంచా నికి జ్ఞానాన్ని పంచుతున్నాం. ఇవాళ 100కు పైగా దేశాల్లో ఆయు ర్వేదాన్ని 'ప్రివెంటివ్ కేర్'గా వాడు తున్నారు. ఇది మనందరికీ గర్వ కారణమన్నారు. అంతేకాకుండా.. దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి వెల్ నెస్ సెంటర్లలో చికిత్స పొందేదు కు వివిధ దేశాల పర్యాటకులు ఆసక్తి చూపిస్తున్న నేపథ్యంలో.. 'ఆయుష్ వీసా'లద్వారా మెడికల్ టూరిజాన్ని పెంచడంపైనా దృష్టి సారించాం. మన్ కీ బాత్ లోనూ.. ప్రధానమంత్రి ఆయుర్వేదాన్ని ప్రోత్సహించారు.


వేలమంది భారతీయులు నివసిం చే పరాగ్వే దేశంలో, భారతీయ ఎం బసీలలో స్థానికురాలైన ఎరికా హ్యూబర్ ఆయుర్వేద కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న విషయాన్ని మోదీ ప్ర స్తావించారు. మన హైదరాబాద్ ఇ ప్పుడు ప్రపంచ మెడికల్ హబ్ గా ప్రత్యేకతను సంతరించుకుంటోంది. ఇక్కడున్న ప్రపంచస్థాయి వైద్య సేవ లు, ఫార్మా కంపెనీల కారణంగా.. మనకు ఈ గుర్తింపు లభిస్తోంది.

దీ న్ని మరింతగా ముందుకు తీసు కెళ్లేందుకు.. ఆయుర్వేద ఆధారిత స్టార్టప్ కంపెనీలు, న్యూట్రాసూ టికల్ ఇండస్ట్రీస్ (బేసిక్ న్యూట్రిష న్ కు అదనంగా పోషకాలు అందిం చే ఫుడ్ తయారు చేసే కంపెనీలు), ఆయుర్వేదంలో పరిశోధనా సంస్థ లకు మరింత అవకాశం ఉంది. ఆధునిక అలోపతిక్ వైద్య వ్యవ స్థతో ప్రాచీన ఆయుర్వేదాన్ని జో డించి వైద్యం చేసే అవకాశాలు రా నున్న రోజుల్లో మరింతగా పెరుగు తాయి. దీన్ని మరింతగా ప్రోత్స హిం చేందుకు, New Education Pol icyలోనూ AYUSHకు సరైన ప్రాధా న్యత కల్పించింది మోదీ ప్రభుత్వం. దేశవ్యాప్తంగా 'ఆయుష్ గ్రామ్'ల ఏర్పాటుతో క్షేత్రస్థాయిలో ఆయు ర్వేద ప్రాక్టీషనర్లకు మద్దతు లభి స్తోంది. అంతే కాకుండా.. IIT, IIS (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్), JNU వంటి యూనివర్సి టీల్లో Ayush Centres of Exc ellence ఏర్పాటయ్యాయి. ఇలాం టి ఎన్నో కార్యక్రమాల ద్వారా మన ప్రాచీన వైద్య విధానాన్ని ప్రోత్సహిం చేందుకు కేంద్రం కృషిచేస్తోంది.

ఇవాళ్టి కార్యక్రమంలో పాల్గొంటున్న ఆయుర్వేద విభాగం మేధావులు, ప్రాక్టీషనర్లకు నాదొక విన్నపం. ఆధునిక శాస్త్ర, విజ్ఞానానికి మన ప్రాచీన జ్ఞానాన్ని జోడించేందుకు ఇదే సరైన సమయం. ఇందుకోసం వివిధ ఇంటర్నేషనల్ జర్నల్స్, సైం టిఫిక్ మ్యాగజైన్స్ లో.. మీ ఆలో చనలను, మీ పరిశోధనలను పం చుకోండి. భారతదేశంతోపాటుగా.. ప్రపంచంలోని మారుమూల ప్రాం తాల వరకు కూడా ఆయుర్వేదాన్ని విస్తరించడంలో కీలక బాధ్యత తీసుకోండి. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించాలన్న ప్ర యత్నంలోఆరోగ్య భారత నిర్మాణం కూడా మన సంకల్పంలో భాగం కా వాలి. ఇందుకోసం 'ఆయుష్' విభా గం కీలకమైన పిల్లర్ కావాలి. 'ఆరో గ్యమే మహాభాగ్యం' అన్న మన పె ద్దలు చెప్పిన మాట స్ఫూర్తితో.. మ నమంతా కలిసి పనిచేద్దాం. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించి విశ్వ ఆయుర్వేద పరిషత్, తెలం గాణ చాప్టర్ వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నా నా ని వ్యాఖ్యానించారు.

# మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఉదారత సొంత ఖర్చుతో పాఠ శాలకు ఫర్నిచర్



**ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశా లల్లో కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు**

**ప్రభుత్వ పాఠశాలల్లో సమకూర్చి న కొత్త డెస్క్ బెంచీలు**

**ప్రజా దీవెన మునుగోడు:** మును గోడు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు స్వయంగా తెలుసుకోవ డానికి గ్రామాలలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మార్నింగ్ వాక్ కార్యక్రమం శ్రీకా రం చుట్టిన విషయం విదితమే. ఆ యా కార్యక్రమాల్లో గ్రామీణ సమ స్యలే కాకుండా ప్రభుత్వ పాఠశాల లో నెలకొన్న సమస్యల పైన వి ద్యార్థులు ఉపాధ్యాయులతో మా ట్లాడి తెలుసుకున్నారు. అందులో భాగంగా నెలన్నర క్రితం మునుగోడు మండలం పలివెల గ్రామంలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి బెంచీలు సరిగా లేవని విద్యా ర్థులు దృష్టికి తీసుకొచ్చారు. వెను వెంటనే స్పందించిన ఎమ్మెల్యే త్వ రలోనే కొత్త బెంచీలు ఏర్పాటు చేస్తానని ఆ నిమిషమే వాళ్ళకి హామీ ఇచ్చారు కూడా. అయితే ఇచిన మాట ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు తన సొంత డబ్బు రూ. 7 లక్షలతో పలి వెల ప్రభుత్వ ప్రాథమిక పాఠశా ల ఉన్నత పాఠశాలల్లో చదువుకుం టున్న విద్యార్థిని విద్యార్థులకు సరి పడా 110 బెంచీలను ప్రత్యేకంగా తయారు చేయించి పాఠశాలలకు ఇచ్చారు. కార్పొరేట్ పాఠశాలలో ఏవిధమైన డెస్క్ బెంచీలు ఉంటాయో వాటికి ఏ మాత్రం తీసిపోకుండా నాణ్యత లో రాజీ పడకుండా ప్రతి తరగతి గదికి డెస్క్ బెంచీలు అందచేశారు.

గతంలో తమ పాఠ్యపుస్తకాలను ఎక్కడపడితే అక్కడ వేయాల్సి వ చ్చేదని డెస్క్ బెంచీలు ఎమ్మెల్యే ఇచ్చిన తర్వాత కూర్చున్న ప్లేస్ లోనే పాఠ్యపుస్తకాలను కూడా దాచుకునేలా బెంచిలు ఉ న్నాయని విద్యార్థిని, విద్యార్థులు మురిసిపో తున్నారు. విద్యార్థిని, విద్యార్థులు కొత్తగా ఏ ర్పాటు చేసిన డెస్క్ బెంచ్ లపై క్రమశిక్షణతో కూర్చొని శ్రద్ధతో ఉ పాధ్యాయులు చెప్పే పాఠాలను వింటూ సంతోషపడుతున్నారు. ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి తన సొంత ఖర్చుతో ప్రభుత్వ పాఠశాల ల్లో మౌలిక సదుపాయాలు కల్పి స్తున్న తీరును చూసి గ్రామస్తులతో పాటు సర్వత్రా హర్షాతిరేకాలు వ్య క్తం అవుతున్నాయి.

## మాజీ మార్కెట్ చైర్మన్ బొర్ర సుధా కర్ కు బిఆర్ఎస్ నేతల పరామర్శ



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్ల గొండ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, సూర్యా పేట శాసనసభ్యులు గుం టకండ్ల జగదీష్ రెడ్డితో కలిసి పలు వురు బిఆర్ఎస్ నేతలు నల్లగొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్ర సుధాకర్ ను పరామర్శించారు. ఇటీ వల తీవ్ర అస్వస్థతకు గురై హైద రాబాద్ యశోద హాస్పిటల్ లో చికి త్స పొంది ప్రస్తుతం నల్లగొండ చంద్ర గిరి విలాస్ లోని తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సుధాకర్ ను పరామర్శించి ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పూర్తి స్వస్థత చేకూరి యధావిధిగా ప్రజా కార్యక్రమాలలో పాల్గొంటారని తెలియజేశారు. ఆయన వెంట నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు లొడంగి గోవర్ధన్, తది తరులు ఉన్నారు.




# నిశాంక మెరుపు హాఫ్ సెంచరీ..

## బంగ్లాను చిత్తుగా ఓడించిన శ్రీలంక..!

ఆసియా కప్‌లో మాజీ ఛాంపియన్ శ్రీలంక బోణీ కొట్టింది. గ్రూప్ బీ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత ప్రత్యర్థిని తక్కువకే కట్టడి చేసిన లంక.. 140 పరుగుల లక్ష్యాన్ని ఆడుతూపాడుతూ ఛేదించింది. ఓపెనర్ పథుమ్ నిశాంక(50) హాఫ్ సెంచరీతో చెలరేగి విజయానికి పునాది వేయగా.. మిడిలార్డర్‌లో కమిల్ మిషరా(46 నాటౌట్) రాణించడంతో లంక అలవోకగా బంగ్లాను చిత్తు చేసింది. దాంతో.. రెండో విక్టరీతో సూపర్ 4 సాధించాలనుకున్న లిటన్ దాస్ బృందానికి నిరాశే మిగిలింది.

ఆసియా కప్ పదిహేడో సీజన్‌ను శ్రీలంక ఘనంగా ఆరంభించింది. అబూదాబీలోని షేక్ జయేద్ స్టేడియంలో బంగ్లాదేశ్‌ను ఓడించి పాయింట్ల ఖాతా తెరిచింది లంక. బంగ్లా నిర్దేశించిన 140 పరుగుల ఛేదనను ఓపెనర్ పథుమ్ నిశాంక (50) ధాటిగా మొదలెట్టాడు. రెండో ఓవర్లోనే ఓపెనర్ కుశాల్ మెండిస్ (3) ఔటైనా కమిల్ మిషరా(46 నాటౌట్)తో కలిసి 95 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. వీళ్లిద్దరి విజృంభణతో పది ఓవర్లకే బంగ్లా ఓటమి ఖాయమైపోయింది. అర్ధ శతకం తర్వాత మెహిదీ హసన్ ఓవర్లో నిశాంక వెనుదిరిగాడు. కాసేపటికే కుశాల్ పెరీరా(9), దసున్ శనక(1) పెవిలియన్ చేరినా.. మిషరా అజేయంగా నిలిచి జట్టుకు 6 వికెట్ల విజయాన్ని అందించాడు. దాంతో.. 14.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది లంక.

### మెరిసిన షమీమ్, జకీర్

హాంకాంగ్‌పై దంచికొట్టిన బంగ్లాదేశ్ ఆటగాళ్లు శ్రీలంకపై జోరు చూపించలేకపోయారు. చమీర విజృంభణతో ఓపెనర్లు డకౌట్ అవ్వడంతో ఆదిలోనే బంగ్లా కష్టాల్లో పడింది. సున్నాకే రెండు వికెట్లు కోల్పోయిన జట్టును కెప్టెన్ లిటన్ దాస్(28), తౌహిద్ హ్రిదోయ్(9)లు ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, హసరంగ ఓవర్లో లిటన్ దొరికిపోగా.. కమిల్ మిషరా మెరుపు త్రోకు తౌహిద్ రనౌట్‌గా వెనుదిరిగాడు. 38 పరుగులకే నాలుగు వికెట్లు పడిన దశలో షమీమ్ హొసేన్(42 నాటౌట్), జకీర్ అలీ(41 నాటౌట్)లు క్రీజులో పాతుకపోయి ఏడో వికెట్‌కు 81 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. చివరి రెండు ఓవర్లలో 26 రన్స్ పిండుకుంది ఈ జోడీ. హొసేన్, జకీర్‌లు ఆరో వికెట్‌కు అజేయంగా 81 పరుగులు రాబట్టడంతో.. బంగ్లా నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేయగలిగింది.

# నేడు ఇండియా, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్

**2025 ఆసియా కప్‌లో జరగనున్న కీలక పోరు**

**ఉత్కంఠగా ఎదురుచూస్తున్న క్రికెట్ అభిమానులు**




2025 ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ కోసం యావత్ ప్రపంచం ఎదురుచూస్తోంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ సెప్టెంబర్ 14న దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, ఇది భావోద్వేగాలు, ప్రతిష్టకు సంబంధించిన యుద్ధం. ప్రపంచం మొత్తం ఈ గొప్ప మ్యాచ్‌పై దృష్టి పెట్టింది. అయితే, దుబాయ్ వాతావరణం ఈ మ్యాచ్‌కు అనుకూలంగా ఉంటుందా అనే చర్చ ఇప్పుడు జరుగుతోంది. దుబాయ్ ఎడారి ప్రాంతం కాబట్టి, సహజమైన తుఫానులు వచ్చే అవకాశం లేదు. అయితే, సెప్టెంబర్ 14న భారత్-పాకిస్తాన్ మధ్య జరగనున్న మ్యాచ్ మాత్రం ఎడారి తుఫాను లాంటి ఉత్కంఠను రేపనుంది. ఈ మ్యాచ్ దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో జరగనుంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, మ్యాచ్ రోజు దుబాయ్‌లో వాతావరణం వేడిగా, పూర్తిగా స్పష్టంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. మ్యాచ్ రోజు దుబాయ్‌లో ఉష్ణోగ్రత సుమారు 38 నుండి 40 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చని అంచనా. ఇది ఆటగాళ్లకు ఒక పెద్ద




సవాలును విసరవచ్చు. పగటిపూట చాలా వేడిగా ఉంటుంది.. అయితే సాయంత్రం అయ్యేసరికి ఉష్ణోగ్రత తగ్గుతుంది. సాయంత్రం ఉష్ణోగ్రత 32 డిగ్రీల సెల్సియస్ వరకు పెరగవచ్చు, ఇది ఆటగాళ్లకు కొద్దిగా ఉపశమనం కలిగిస్తుంది. అయితే, టెంపరేచర్ చాలా ఎక్కువగా ఉండటం వల్ల ఆటగాళ్లు తీవ్రమైన అలసట, చెమటతో ఇబ్బంది పడవచ్చు. ఈ పరిస్థితుల్లో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మ్యాచ్ సమయంలో వర్షం పడే అవకాశం దాదాపుగా లేదు. వర్షం పడే అవకాశం కేవలం 4% మాత్రమే ఉంది. ఆకాశం పూర్తిగా స్పష్టంగా ఉంటుంది. మ్యాచ్ ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తవుతుందని ఆశిస్తున్నారు. రెండు జట్ల మధ్య ఉత్కంఠభరితమైన మ్యాచ్‌ను చూడాలనుకునే అభిమానులకు ఇది పెద్ద ఊరట. మొత్తం మీద దుబాయ్‌లో వాతావరణం ఈ గొప్ప క్రికెట్ మ్యాచ్‌కు అనుకూలంగా ఉంటుంది. దీనివల్ల అభిమానులు ఒక అద్భుతమైన ఆటను చూడగలరు. భారత కాలమానం ప్రకారం.. భారత్-పాకిస్తాన్ మధ్య మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌ను భారతదేశంలో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో టీవీలో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. అలాగే, సోనీ లివ్ యాప్, వెబ్‌సైట్‌లో లైవ్ స్ట్రీమింగ్‌ను చూడవచ్చు.

# ఇంగ్లాండ్ ప్రపంచ రికార్డ్ విజయం

## టీ20ఐలో అత్యధిక స్కోరు.. జింబాబ్వే 290 పరుగుల భారీ తేడాతో విజయం

సౌతాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్?లో ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు ప్రపంచ రికార్డ్ సృష్టించింది. సిరీస్?లో భాగంగా రీసెంట్?గా జరిగిన రెండో టీ20లో సౌతాఫ్రికాను ఇంగ్లాండ్ చిత్తుగా ఓడించింది. ఇంగ్లాండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ 141 భారీ ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో ఆ జట్టు తొలుత 300ం స్కోర్ సాధించింది. అనంతరం అద్భుత బౌలింగ్?తో ప్రత్యర్థిని 158 పరుగులకే కట్టడి చేసిన ఇంగ్లీష్ జట్టు 146 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. దీంతో పలు ప్రపంచ రికార్డులు నమోదు అయ్యాయి. మాంచెస్టర్ వేదికగా శుక్రవారం రెండో టీ20 జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్- జాస్ బట్లర్ ఈ మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. వీళ్ల దెబ్బకు సౌతాఫ్రికా బౌలింగ్ విభాగం కుదేలైంది. తొలి వికెట్‌కు కేవలం 7.1 ఓవర్లలోనే 126 పరుగులు జోడించారు. బట్లర్ 30 బంతుల్లోనే 83 పరుగులతో రఫ్ఫాడించాడు. అతడు 276.67 స్ట్రైక్ రేట్‌తో ఆడడం విశేషం. ఓపెనర్లిద్దరు ఓ రేంజ్?లో ప్రత్యర్థి బౌలర్లను ఉతికి ఆరేశారు. అయితే 7.1 ఓవర్ వద్ద ఫార్చ్యూన్ బౌలింగ్‌లో బట్లర్ ఔటయ్యాడు. ఆ తర్వాత సాల్ట్ చెలరేగిపోయాడు. 60 బంతుల్లోనే సాల్ట్ 141పరుగులులి భారీ శతకం సాధించి ఔరా అనిపించాడు. ఇందులో 15 ఫోర్లు, 8 సిక్స్‌లు ఉండడం విశేషం. ఈ ఇద్దరితోపాటు జాకబ్ బెతేల్ (26 పరుగులు), హ్యారీ బ్రూక్ (41లి పరుగులు) చేశారు. దీంతో ఇంగ్లాండ్ టీ20 చరిత్రలో తొలిసారి 300 పరుగుల మార్క్ అందుకుంది. ఈ క్రమంలోనే ఇంటర్నేషనల్ టీ20లో 300ం స్కోర్ నమోదు చేసిన మూడో జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. ఇంతకుముందు జింబాబ్వే (344/4 పరుగులు vs గాంబియా), నేపాల్ (314/3 vs మంగోలియా) ఈ ఫీట్ అందుకున్నాయి. అయియి ఐసీసీ ఫుల్ మెంబర్ టీమ్ (అంటే టెస్టు ఆడే దేశాలు)పై బాదిన అరుదైన ఇంగ్లాండ్ సాధించింది. కాగా, అంతర్జాతీయ టీ20ల్లో ఫుల్ మెంబర్ టీమ్‌పై అత్యధిక స్కోర్ చేసిన భారత్ రికార్డును ఇంగ్లాండ్ తాజా మ్యాచ్?తో బ్రేక్ చేసింది. ఇదివరకు ఈ లిస్ట్?లో భారత్ ఉండేది. గతేడాది బంగ్లాదేశ్‌పై టీమ్ఇండియా



297 పరుగులు చేసింది. ఇప్పుడు ఇంగ్లాండ్ 304 రన్స్‌తో భారత్ రికార్డ్ బద్దలుకొట్టింది. ఈ మ్యాచ్‌లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది సాల్ట్ బ్యాటింగ్ గురించే. అతడు తొలి ఓవర్ నుంచే రెచ్చిపోయాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును జెట్ స్పీడ్?తో పరిగెత్తించాడు. అతడి దెబ్బకు కగిసో రబాడ (70 పరుగులు), విలియమ్స్ (62 పరుగులు), మార్కో జాన్సన్ (60 పరుగులు) లాంటి స్టార్ బౌలర్లకు సైతం భారీ స్థాయిలో పరుగులు ఇచ్చుకున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్ తరఫున వేగవంతమైన టీ20 సెంచరీ (39 బంతుల్లో) చేసిన రికార్డ్ కొట్టాడు. అలాగే ఆ జట్టు నుంచి టీ20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ సాధించిన బ్యాటర్‌గానూ నిలిచాడు. కాగా, సాల్ట్ 2025 ఐపీఎల్‌లోనూ ఆర్సీబీ తరుపున అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. సౌతాఫ్రికాను ఇంగ్లాండ్ 16.1 ఓవర్లలోనే 158 రన్స్?కు ఆలౌట్ చేసింది. ఈ నేపథ్యంలో ఇంగ్లీష్ జట్టు 146 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. టీ20 చరిత్రలోనే ఇంత భారీ తేడాతో నెగ్గిన జట్టుగా ఇంగ్లాండ్ వరల్డ్ రికార్డ్ కొట్టింది. జాంబియా బౌలర్లు చాలా నిస్సహాయంగా కనిపించారు. వీరంతా జింబాబ్వే బ్యాటర్స్ ముందు వికెట్ల కోసం వేడుకుంటూ కనిపించారు. జింబాబ్వే తరపున, కెప్టెన్ సికందర్ రజా కేవలం 43 బంతుల్లో 133 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సికందర్ రజా 309.30 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. దీంతో పాటు, తదివానాషే మరుమాని 19 బంతుల్లో 62 పరుగులు చేశాడు. తదివానాషే మరుమాని 326.31 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి తన ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. అదే సమయంలో, క్లైవ్ మదండే 17 బంతుల్లో 53 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. క్లైవ్ మదండే 311.76 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి 3 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రపంచ రికార్డు లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జాంబియా జట్టు 14.4 ఓవర్లలో కేవలం 54 పరుగులకే కుప్పకూలింది. ఆ విధంగా, జింబాబ్వే 290 పరుగుల భారీ తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. జింబాబ్వే తరపున బ్రాండన్ మావుటా, రిచర్డ్ న్గారవా తలో 3 వికెట్లు పడగొట్టారు. వెస్లీ మాధేవెరే 2 వికెట్లు, ర్యాన్ బర్ల్ 1 వికెట్ తీశారు. జింబాబ్వే తరపున కేవలం 43 బంతుల్లో 133 పరుగులు చేసి అజేయంగా నిలిచిన సికందర్ రజా 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.



# ఫైనల్ చేరిన జైస్మిన్, నుపుర్

వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో జైస్మిన్ లాంబోరియా, నుపుర్ షెరాన్ దుమ్మురేపారు. అద్వితీయమైన ప్రదర్శనతో ఫైనల్ దూసుకెళ్లి బంగారు పతకానికి అడుగు దూరంలో నిలిచారు. శుక్రవారం జరిగిన మహిళల 57 కేజీల సెమీఫైనల్లో జైస్మిన్ 5-0తో ఒమైలిన్ అల్కాలా(వెనిజువెలా)ను ఓడించింది. ఫైనల్లో ఆమె పారిస్ ఒలింపిక్స్ సిల్వర్ మెడలిస్ట్ జులియా(పోలెండ్)తో తలపడనుంది. 80 కేజీల విభాగంలో జరిగిన సెమీఫైనల్లో నుపుర్ షెరాన్ 5-0తో డుజ్టస్ సెమ(తుర్కియే)ను చిత్తు చేసింది. మ్యాచ్ ఆరంభం నుంచి వ్యూహాత్మకంగా ఆడిన నుపుర్ ప్రత్యర్థిపై క్రమం తప్పకుండా పంచ్‌లు విసిరి.. ఆధిపత్యం చెలాయించింది. మరోవైపు మీనాక్షి హుడా స్ఫూర్తిదాయక ప్రదర్శనతో సెమీఫైనల్ చేరి పతకాన్ని ఖాయం చేసింది. 48 కేజీల క్వార్టర్ ఫైనల్లో అండర్ 19 ప్రపంచ ఛాంపియన్ అలిస్ పామ్‌ఫెరి(ఇంగ్లండ్)ను మీనాక్షి చిత్తు చేసింది. ఈ బౌట్లో తన ఎత్తును అడ్వాంటేజ్‌గా మార్చుకుంది. బ్యాక్‌ఫుట్‌పై ఉంటూ ప్రత్యర్థిపై దాడి చేసింది. బలమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థి పంచ్‌లను కాచుకుని విజయాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో స్థానం కోసం అల్టాంట్(మంగోలియా)తో భారత బాక్సర్ అమీతుమీ తేల్చుకోనుంది. మరోవైపు పురుషుల్లో జాదుమణి సింగ్ పోరాటం క్వార్టర్స్‌లోని ముగిసింది. 50 కేజీల క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ ఛాంపియన్ సాన్ జార్(కజకిస్తాన్) చేతిలో జాదుమణి ఓటమిపాలయ్యాడు. దాంతో పురుషుల్లో భారత్ పోరాటం ముగిసింది. 2013 తర్వాత పురుషుల విభాగంలో భారత్ ఒక్క పతకం కూడా సాధించకపోవడం ఇదే తొలిసారి.

# మిరాయ్ తొలిరోజు 27 కోట్లు వసూలు

## చిత్ర విజయంతో...హీరో తేజ సజ్జా ఆనందం



యంగ్ హీరో తేజ సజ్జా , మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిరాయ్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. తాజాగా నిర్మాణసంస్థ అధికారికంగా దీని వసూళ్లను వెల్లడించింది.తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.27.20 కోట్లు- వసూలుచేసినట్లు- తెలిపింది. దీనిపై హీరో తేజ సజ్జా స్పందిస్తూ.. 'మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇదే చరిత్ర, ఇదే భవిష్యత్తు, ఇదే మిరాయ్' అని ఆనందం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'మిరాయ్'కు మంచి స్పందన లభిస్తోంది. మొదటిరోజు విదేశాల్లో రూ.7లక్షల డాలర్లు వసూలుచేసినట్లు- నిర్మాణ సంస్థ పేర్కొంది. దీని వీఎఫ్‌ఎక్స్ వర్క్‌పై నెట్టింట ప్రశంసలు వస్తున్నాయి. ప్రముఖులు కూడా దీనిపై పోస్ట్ పెడుతున్నారు. దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ ఆనందం వ్యక్తంచేశారు. ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారని.. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా వీఎఫ్‌ఎక్స్ టీమ్‌ను ప్రశంసించారు. 'హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ ఆ చిత్రం తర్వాత ఎన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ 'మిరాయ్' కోసం వాటన్నిటినీ వదులుకున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ఈ హీరో సూపర్ యోధాగా కనిపించి మెప్పిస్తున్నారు. మహావీర్ లామా పాత్రలో మంచు మనోజ్ కూడా ఆకట్టుకుంటున్నారు. ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఏం చేశాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం అతడు చేసే ప్రయాణం ఏంటి అనే కథాంశంతో మిరాయ్ రూపొందింది.



# చెమటలు పట్టిస్తున్న నభా నటేష్!

గ్లామర్ వలకబోయడమే ట్రెండ్ గా పెట్టుకున్న కొంతమంది హీరోయిన్స్ ఎప్పటికప్పుడు అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడ్డారు. అందులో భాగంగానే చాలామంది హీరోలు గ్లామర్ ఫోటోలతో నెటిజన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటున్న విషయం తెలిసిందే. కొంతమంది వ్యక్తిగత విషయాలతో పాపులారిటీ సంపాదించుకుంటే.. మరి కొంతమంది సినిమాల ద్వారా క్రేజ్ పొందుతున్నారు. ఇంకొంతమంది ఇలా గ్లామర్ ఫోటోలతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తన అందాలతో అభిమానులను సైతం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ప్రముఖ బ్యూటీ నభా నటేష్.

సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకునే ఈమె.. తాజాగా చీరకట్టులో సరికొత్త అందాలతో అందరినీ మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా నభా నటేష్ ను ఈ ఫోజ్ లో చూసేసరికి కుర్రాళ్ళు సైతం తట్టుకోలేకపోతున్నారు. అసలు విషయంలోకి వెళ్తే.. నేవీ బ్లూ కలర్ చీర కట్టుకొని అందాలతో మెస్మరైజ్ చేసింది.

బ్లూ కలర్ చీర కట్టుకొని అందుకు తగ్గట్టుగా జువెలరీ ధరించిన ఈమె.. మెడను బోసిగానే ఉంచేసింది. జుట్టును వదిలేసి నీటిలో కదులుతూ ఫోటోలకు ఫోజులిచ్చింది. నభా నటేష్ తాజాగా తడి అందాలతో షేర్ చేసిన ఈ ఫోటోలలో ఆమె నడుము, ఎద అందాలు హైలెట్ గా నిలిచాయి. మొత్తానికి అయితే ఈమె షేర్ చేసిన ఈ తడి అందాల ఫోటోలు ప్రతి ఒక్కర్ని ఆకట్టుకుంటున్నాయని చెప్పవచ్చు.



# హోమ్‌బౌండ్ హీరో మంచి నటుడు

## హీరోయిన్ జాన్వీ కపూర్ కితాబు

జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగ పడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారేమో అనే భావన నాకెప్పుడూ రాలేదని జాన్వీకపూర్ అన్నారు. ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైందని చెప్పారు. ఇద్దరు స్నేహితుల మధ్య అనుబంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. ప్రముఖ దర్శకుడు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా కీలక పాత్రలు పోషించారు. కేన్స్‌లో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా ఇటీ-వల 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'(ఐఎఫ్‌ఎఫ్‌ఎం)లో ఉత్తమ చిత్రంతో పాటు ఉత్తమ దర్శకుడిగా నీరజ్ ఘైవాన్ పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.

# రెండోపెళ్లికి సిద్ధంగా ఉన్న నటి ఎస్తేర్



ఇప్పటి వరకు ఒకే పెళ్లితో జీవితం గడిపేయాల్సిన సమాజపు ఆలోచన మారిపోయింది. విడాకులు తీసుకున్న, జీవిత భాగస్వామి లేకపోయినా, కొత్త జీవితం కోసం మరోసారి పెళ్లి చేసుకోవడమే ఇప్పుడు సాధారణంగా మారింది. సామాన్యులే కాదు, సినీ ప్రపంచంలోనూ ఈ ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోంది. సింగర్ సునీత నుంచి అక్కినేని నాగచైతన్య వరకు చాలామంది రెండో పెళ్లి చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. అలాంటిది తాజాగా ఈ జాబితాలో చేరబోతున్నారంటూ వార్తల్లో నిలుస్తున్నారు హీరోయిన్ ఎస్తేర్ నొరోన్హా. కర్ణాటకలోని ఉడిపి కి చెందిన ఎస్తేర్, ముంబైలో చదువుకున్నారు. బాలనటిగా కొంకణి సినిమాల్లో నటించి, ఆ తర్వాత 2012లో బారొమాస్ అనే హిందీ సినిమా ద్వారా హీరోయిన్‌గా అడుగుపెట్టారు. తెలుగులో పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన వేయి అబద్ధాలు సినిమాతో ఎంట్రీ- ఇచ్చి, భీమవరం బుల్లోడు, గరం, జయ జానకి నాయక, ఐరావతం, 69 సంస్కార్ కాలనీ, చెంగురే బంగారు రాజా, డెవిల్, -టెనెంట్, థలా వంటి సినిమాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది. సినిమాల విషయం పక్కన పెడితే.. వ్యక్తిగత జీవిత విషయంలో మాత్రం తరచూ వార్తల్లో నిలిచింది. కారణం సింగర్ నోయెల్.. అతని ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆమె, ఏడాదిలోనే మనస్పర్థలతో విడాకులు తీసుకున్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఎస్తేర్ రెండో పెళ్లి చేసుకోబోతు న్నారంటూ గాసిప్స్ వినిపించాయి. తాజాగా వాటిని నిజం చేస్తూనే ఓ బిగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. జీవితంలో మరో అందమైన సంవత్సరం.. అవకాశాలు, అద్భుతాలను ఇచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు. పుట్టినరోజు సందర్భంగా మీ ప్రేమ, ఆశీర్వాదాలకు ధన్యవాదాలు. త్వరలోనే మీతో ఓ స్పెషల్ అనౌన్స్‌మెంట్ పంచుకుంటాను. వేచి ఉండండి' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో ఎస్తేర్ నిజంగానే రెండో పెళ్లి చేసుకోబోతుందా అనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA